RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:24 SUNDAY,JUNE 21,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :24 ఆదివారం, జూన్ 21, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం సంభవించింది

నిర్మాణం లోగుడి శిఖరం కూలిపోవడంతో



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పరభణి జిల్లాలో యశవాడి గ్రామంలో ఉన్న ప్రసిద్ధ హనుమాన్ మందిర్ సభా మండపం పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. శిథిలాల కింద చిక్కుకున్న సుమారు 25 మందిని బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం కావడంతో ఆలయంలో కీర్తనలు, మహాప్రసాదం కోసం భక్తులు భారీగా తరలివచ్చిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది..

## సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను

# వేగవంతం చేయాలి

- పెండింగ్ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలి
- సెప్టెంబర్ 15 వరకు అధికారులకు గడువు
- పాలమూరు--రంగారెడ్డి, కల్వకుర్తి, డిండి ప్రాజెక్టులపై సమీక్ష
- భూ సేకరణ ప్రక్రియను సమర్పించిన కలెక్టర్లు
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు



తెలంగాణ పత్రిక : రాష్ట్రంలో సాగునీటి రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చేపట్టిన ప్రతిష్ఠాత్మక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన పెండింగ్ అంశాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరం లో పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, -మిగతా2లో



## తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి

# జయశంకర్ ప్రేరణ

తెలంగాణ పత్రిక : తెలంగాణ జాతిపిత జయశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. ప్రత్యేక తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కీర్తించారు. తెలంగాణ రాష్ట్ర సాధనే జయశంకర్ ఉచ్ఛ్వాస నిశ్వాసలని కొనియాడారు. జయశంకర్ త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరవదని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సీఎం ఓ -మిగతా2లో

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ మరో బహిరంగ లేఖ..

3

## నరహరి బ్యాంకు లాకర్లలోని రూ.1.50 కోట్ల నగదు, 2.5 కిలోల బంగారం స్వాధీనం




ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరిపై అవినీతి, అక్రమాస్తుల ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.ఈ దర్యాప్తును ఏసీబీ అధికారులు ముమ్మరం చేశారు.

## వీబీజీ రామ్‌జీ చట్టంపై కేంద్రానికి మంత్రి సీతక్క లేఖ




పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలి..

తెలంగాణ పత్రిక : వీబీజీ రామ్‌జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నిరసన లేఖ రాశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. నూతన చట్టాన్ని ఉపసంహరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. నూతన చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మూడు వేర్వేరు లేఖలు కేంద్రానికి పంపించామని వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌ను యథాతథంగా కొనసాగించి గ్రామీణ పేదల ఉపాధి హక్కును కేంద్రం కాపాడాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల అధికారాలను బలహీనపరిచే నిబంధనలని వెంటనే సవరించాలని విజ్ఞప్తి చేశారు. వీబీజీ రామ్‌జీ నిధుల కేటాయింపు విధానం పేదలు, దళితులు, గిరిజనులకు అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు.-మిగతా2లో



## రూ.లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడాం..

# మాపై దుష్ప్రచారం ఆపండి

- హైడ్రాకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటూ రంగనాథ్ ఆగ్రహం
- హైడ్రాను బద్నాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- సిటీలో ఇప్పటి వరకు 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని వెల్లడి
- తమకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదన్న రంగనాథ్
- హైడ్రా ఎప్పుడూ మౌనంగా ఉండదని స్పష్టీకరణ

తెలంగాణ పత్రిక:హైదరాబాద్ లో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న 'హైడ్రా'పై గత కొన్ని రోజులుగా వ్యతిరేక ప్రచారం జరుగుతోందంటూ ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ తీవ్రంగా స్పందించారు. కొందరు పనిగట్టుకుని తమ సంస్థను బద్నాం చేయడానికి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన హైడ్రా యాక్షన్ ప్లాన్, ఇప్పటివరకు 2లో




## రాజన్న సిరిసిల్ల జిల్లాలో రూ.91 లక్షల ధాన్యం కుంభకోణం బట్టబయలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, జూన్ 21:

నకిలీ ట్రక్ చీటీలు సృష్టించి ప్రభుత్వ ధాన్యాన్ని మళ్లించి రూ.91 లక్షల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం చేసిన కేసులో ఆరుగురు నిందితులను సిరిసిల్ల టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.14.16 లక్షల నగదు -మిగతా2లో

## పీఎం కిసాన్ 23వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ

- -9.44 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,880 కోట్లు జమ
- -ప్రతి లబ్ధిదారునికి రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం

2

## హైదరాబాద్‌కు వర్ష సూచన..

2

# నిరాహార దీక్ష చేస్తా: కాంగ్రెస్ ప్రభుత్వానికి కవిత వార్నింగ్

# 27 లక్షల మంది విద్యార్థులకు విజయ పాలు అందిస్తాం

తెలంగాణ పత్రిక : పాడి రైతుకు భరోసా కల్పిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విజయ డెయిరీకి ప్రభుత్వ అండగా ఉంటుందని మాటిచ్చారు. 27 లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు అందించేందుకు కసరత్తు చేస్తున్నామని వివరించారు. శనివారం సచివాలయంలో పాల సేకరణ, వినియోగంపై భట్టివిక్రమార్క ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పాల ఉత్పత్తిపై సమగ్ర నివేదిక 3లో



# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

-మొదటిపేజీ తరువాయి :శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల పరిధిలో కొనసాగుతున్న వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ అంశాలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి , గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, నీటిపారుదల శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో ప్రాజెక్టుల వారీగా, నియోజకవర్గాల వారీగా భూసేకరణ పురోగతిని మంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. ఇప్పటివరకు ఎంత భూమి సేకరించబడింది, ఎంత భూమి పీడీ (ప్రాథమిక నోటిఫికేషన్) దశలో ఉంది, ఎంత భూమి పీఎం స్థాయిలో ఉంది, ఎన్ని అవార్డులు ప్రకటించారు, ఎంత పరిహారం చెల్లించారు, ఇంకా ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయనే అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ......, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జిల్లాలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులను వేగవంతం చేయాలని ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు. ఆ దిశగా అధికారులు మరింత బాధ్యతతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న సమస్యలను సెప్టెంబర్ 15లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, సాగునీటి వనరుల విస్తరణ ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పాలమూరు--రంగారెడ్డి, కల్వకుర్తి, డిండి వంటి ప్రాజెక్టులు పూర్తయితే లక్షలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా భూగర్భ జలాల మట్టం పెరిగి వ్యవసాయ రంగానికి కొత్త ఊపు వస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల ఆశలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.



భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకూడదని మంత్రి స్పష్టం చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందించడమే కాకుండా వారి సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించాలని సూచించారు. రైతుల అభ్యంతరాలు, భూవివాదాలు, పరిహారం చెల్లింపులకు సంబంధించిన అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

### ప్రజల సహకారంతోనే ప్రాజెక్టులు

ప్రజల సహకారంతోనే ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతాయని, అందుకే రైతుల విశ్వాసాన్ని పొందే విధంగా అధికారులు వ్యవహరించాలని సూచించారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ప్రతి 15 రోజులు పురోగతిని సమీక్షిస్తూ నిర్ణీత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వేగవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి,
నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ....., జిల్లాలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే రైతాంగానికి శాశ్వత ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. సాగునీటి అందుబాటు పెరగడం ద్వారా వలసలు తగ్గి గ్రామీణ జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. భూసేకరణకు సంబంధించిన సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పరిష్కరించి పనులను మరింత వేగవంతం చేయాలని కోరారు.
రైతులకు అందాల్సిన పరిహారంపై రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి అందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయించేలా మంత్రి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలవనున్నట్లు తెలిపారు.

### భూ సేకరణ ప్రక్రియను సమర్పించిన కలెక్టర్లు

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లు తమ తమ జిల్లాల పరిధిలో కొనసాగుతున్న భూసేకరణ ప్రక్రియపై సమగ్ర నివేదికలను సమర్పించారు. ఇప్పటివరకు జరిగిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పెండింగ్‌లో ఉన్న కేసులు, కోర్టు వివాదాలు, రైతుల అభ్యంతరాలు తదితర అంశాలపై వివరాలు వెల్లడించారు. భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తమ నియోజకవర్గాల్లోని రైతుల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పరిహారం చెల్లింపులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పారదర్శకంగా భూసేకరణ ప్రక్రియ కొనసాగించాలని అభిప్రాయపడ్డారు. సమావేశంలో నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. ప్రాజెక్టుల వారీగా సేకరించిన భూమి, చెల్లించిన పరిహారం, పెండింగ్ పనులు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను సమర్పించారు. నిర్ణీత గడువులోగా భూసేకరణ పూర్తిచేసి ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో పాలమూరు రంగారెడ్డి విజయభాస్కర్ రెడ్డి, అదనపు కలెక్టర్ అమరేందర్, సాగు నీటి ప్రాజెక్టుల ఎస్సీలు, ఈ.ఈలు, ఏఈలు ఆర్డీవోలు, తాహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీబీజీ రామ్‌జీ చట్టంపై కేంద్రానికి మంత్రి సీతక్క లేఖ

-మొదటిపేజీ తరువాయి : రాష్ట్రాన్ని ఒకే యూనిట్‌గా చూడకుండా గ్రామస్థాయి ఉపాధి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ఆదిలాబాద్, ములుగు, కుమురంభీం, ఆసిఫాబాద్ వంటి వెనుకబడ్డ ప్రాంతాల అవసరాలు విస్మరించొద్దని అన్నారు. గ్రామ పంచాయతీల్లో నమోదైన వాస్తవ పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలని సూచించారు. నిధుల పంపిణీ విషయంలో కేంద్రం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పుకొచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వీబీజీ రామ్‌జీ పరిధిలో అనుమతించాలని కోరారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు గతంలోలాగే 90 రోజుల ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత భూ అభివృద్ధి పనులను తొలగిస్తే చిన్న రైతులకు నష్టమని చెప్పారు.జీవనోపాధి పనులను కొనసాగించాలి.ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు ఉపయోగపడే జీవనోపాధి పనులను కొనసాగించాలని మంత్రి సీతక్క సూచించారు. వరదలతో దెబ్బతిన్న భూముల పునరుద్ధరణ, న్యూట్రి గార్డెన్లు, వెదురు తోటలకు అనుమతి ఇవ్వాలని కోరారు. 60 రోజుల తప్పనిసరి ఉపాధి విరామం గ్రామీణ పేదల ఆదాయాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాలు, నీటి ఎద్దడి ప్రాంతాలకు 60 రోజుల నిషేధం నుంచి మినహాయింపు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ పనులకు ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మొక్కల పెంపకం, అటవీకరణ కార్యక్రమాలకు ఉపాధి విరామం వర్తింపజేయొద్దని అన్నారు. దళితులు, గిరిజనులు, భూమిలేని కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చట్టంలో మార్పులు చేయాలని మంత్రి సీతక్క సూచించారు.

# రూ.లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడాం.. మాపై దుష్ప్రచారం ఆపండి

-మొదటిపేజీ తరువాయి : ఆయన హైడ్రా యాక్షన్ ప్లాన్, ఇప్పటివరకు సాధించిన విజయాలపై పక్కా లెక్కలతో క్లారిటీ ఇచ్చారు. హైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం కాలేదని, ఇప్పటివరకు సిటీలో దాదాపు 600 ఆపరేషన్స్ పూర్తి చేసి, ఆక్రమణదారుల గుప్పిట్లో ఉన్న సుమారు లక్షా పదివేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను, చెరువులను, పార్కులను కాపాడామని రంగనాథ్ వెల్లడించారు. దోపిడీకి గురికాకుండా ఉండాలనే ఆకాంక్షతోనే ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని, ఆ ఆశయాలకు అనుగుణంగానే ప్రభుత్వ ఆస్తులను రక్షిస్తున్నామని చెప్పారు. “రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. మాకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదు. ఎంఐఎం అయినా, అధికార కాంగ్రెస్ అయినా మాకు ఒకటే. ఫాతిమా కాలేజీ లాంటి విద్యాసంస్థలు భాగ్యనగరంలో చాలా ఉన్నాయి. చట్టం అందరికీ సమానమే. హైడ్రా ఎప్పుడూ సైలెంట్‌గా ఉండదు. అలాగని రాత్రికి రాత్రి వచ్చి ఇళ్లను కూల్చేస్తుందనేది అవాస్తవం” అని స్పష్టం చేశారు. గుడిసెలు వేసుకున్న వారిలో నిజమైన పేదలు ఎవరు అనేది పరిశీలిస్తామని, వారికి ప్రభుత్వం తరఫున డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని మానవీయ కోణంలో మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి నగరం అతలాకుతలం అయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆక్రమణల వల్లే నాలాలు పూడిపోయి ఈ పరిస్థితి వచ్చిందన్నారు. “లక్ష మంది ప్రజలకు మంచి చేయాలన్నప్పుడు.. కొంతమంది ఆక్రమణదారులకు చెడు జరగక తప్పదు. ఒకవేళ హైడ్రా వైపు ఏమైనా తప్పు ఉంటే క్షమాపణ చెప్పడానికి కూడా సిద్ధమే. తప్పులు జరిగితే సరిదిద్దుకుంటూ ముందుకెళతాం. హైడ్రా పొలిటికల్ సెటిల్‌మెంట్లకు అడ్డాగా మాత్రం మారదు” అని తేల్చిచెప్పారు.

# పీఎం కిసాన్ 23వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ

-మొదటిపేజీ తరువాయి : ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకంలో భాగంగా 23వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం విడుదల చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బటన్ నొక్కి, ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ విడత కింద దేశవ్యాప్తంగా 9.44 కోట్లకు పైగా అర్హులైన రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లోకి మొత్తం రూ. 18,880 కోట్లకు పైగా నగదు జమ అయింది. ‘పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్’ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రతి లబ్ధిదారునికి రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం అందింది. వ్యవసాయ పనులతో పాటు ఇతర కుటుంబ అవసరాలకు ఈ మొత్తం రైతులకు సకాలంలో అండగా నిలుస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. 2019 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతల్లో ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. తాజా విడుదలతో కలిపి ఈ పథకం కింద ఇప్పటివరకు రూ. 4.46 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ విడతలో పశ్చిమ బెంగాల్‌లోని 45.35 లక్షల మంది రైతులకు రూ. 907 కోట్లు, గుజరాత్‌లోని 51.28 లక్షల మంది రైతులకు రూ. 1,025 కోట్లు అందాయి. దేశవ్యాప్త లబ్ధిదారులలో 2.18 కోట్లకు పైగా మహిళా రైతులు ఉండటం గమనార్హం. పథకం ప్రయోజనాలను సక్రమంగా పొందేందుకు రైతులు తమ ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. లబ్ధిదారులు తమ పేరును జాబితాలో తనిఖీ pmkisan.gov.in వెబ్‌సైట్‌లోని ‘ఫార్మర్స్ కార్నర్’ను సందర్శించవచ్చు.

## తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి జయశంకర్ ప్రేరణ

-మొదటిపేజీ తరువాయి :హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రలో విలీనం చేయడాన్ని జయశంకర్ వ్యతిరేకించారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విలీనంతో జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించిన మహనీయుడు అని కీర్తించారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా ఉంచిన ఘనత జయశంకర్‌దేనని చెప్పారు. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి జయశంకర్ మార్గదర్శి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి జయశంకర్ కృషి చిరస్మరణీయమని ప్రశంసించారు. మహనీయుడి ఆశయాల సాధనలో తమ ప్రభుత్వం ముందుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## నరహరి బ్యాంకు లాకర్లలోని రూ.1.50 కోట్ల నగదు, 2.5 కిలోల బంగారం స్వాధీనం

-మొదటిపేజీ తరువాయి : ఈక్రమంలో నరహరికి సంబంధించిన బ్యాంకు లాకర్లను బద్దలు కొట్టి కీలక ఆధారాలను సేకరించారు. నరహరి కుటుంబ సభ్యులు లాకర్ తాళాలను అందించేందుకు సహకరించకపోవడంతో, న్యాయస్థానం అనుమతి తీసుకుని ఏసీబీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కోర్టు జారీ చేసిన సెర్చ్ వారెంట్ ఆధారంగా బ్యాంకు అధికారుల సమక్షంలో లాకర్లను బద్దలు కొట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం జరిగింది. ఈ సోదాల సమయంలో లాకర్లలో భారీ మొత్తంలో నగదు, బంగారం ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. లాకర్‌లో రూ.1.50 కోట్ల నగదుతో పాటు సుమారు రెండున్నర కిలోల బంగారం లభించింది. స్వాధీనం చేసుకున్న బంగారం విలువను అధికారులు అంచనా వేస్తున్నారు. లాకర్లలో దొరికిన నగదు, బంగారానికి సంబంధించిన పత్రాలను కూడా ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. అవసరమైతే ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు రికార్డులు, పన్ను వివరాలను కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. భారీ మొత్తంలో నగదు, బంగారం బయటపడటంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఏసీబీ అధికారులు సేకరించిన ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

## హైదరాబాద్‌కు వర్ష సూచన..

తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆకాశం దట్టమైన మేఘాలతో కమ్ముకోవడంతో పాటు, ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం ప్రారంభమైంది. సంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, యాదాద్రి-భువనగిరి, నల్గొండ, జనగామ, సూర్యాపేట జిల్లాల్లో రాబోయే కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్ నగర శివార్లలోని నారపల్లి, రాంపల్లి, ఘట్‌కేసర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, హయత్‌నగర్, నాగోల్ వంటి ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు కురిశాయి. రాత్రికి నగరం అంతటా వర్షాలు విస్తరించే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో రూ.91 లక్షల ధాన్యం కుంభకోణం బట్టబయలు

రూ.46.21 లక్షలను బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నకిలీ ట్రక్ చీటీలు సృష్టించి ప్రభుత్వ నిధులను అక్రమంగా మళ్లించిన కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా పెద్దూర్ అపారెల్ పార్క్ గోదాంలో మేనేజర్‌గా పనిచేస్తున్న ఉత్కం విజయ్ (A1), సూపర్‌వైజర్ వాసాల గణేష్ (A5) కలిసి ఐకేపీ కేంద్రాల నుంచి ధాన్యం వచ్చినట్లు నకిలీ ట్రక్ చీటీలు తయారు చేసినట్లు గుర్తించారు. రుద్రంగి ఐకేపీ కేంద్రం ఇన్‌చార్జ్ గడ్డం స్వామి (A3) రెండు లారీలకు నకిలీ చీటీలు జారీ చేయగా, వాటిని సివిల్ సప్లై వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి నిధులను దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది. అదేవిధంగా డీఎంఓ కార్యాలయంలో మండల స్థాయి కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న కమ్మరి రాజశేఖర్ (A2), బద్దెనపల్లి పీఏసీఎస్ కేంద్రం ఇన్‌చార్జ్ గాజుల నవీన్ (A6)తో కలిసి మరో లారీ ధాన్యానికి నకిలీ ట్రక్ చీటీ రూపొందించి, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి నిధులను పొందినట్లు పోలీసులు వెల్లడించారు. ఇంకా వివిధ ఐకేపీ కేంద్రాల నుంచి వచ్చిన 10 లారీల ధాన్యాన్ని గోదాంలో దించకుండానే ఆన్‌లైన్‌లో దించినట్లు నమోదు చేసి, ఆ ధాన్యాన్ని వేములవాడకు చెందిన చెపూరి మధుకర్ (ఏ4)కు అప్పగించినట్లు గుర్తించారు. అనంతరం సిద్ధిపేటకు చెందిన కమిషన్ ఏజెంట్ చిటుకుల శ్రీకాంత్ (A7) ద్వారా వివిధ రైస్ మిల్లులకు విక్రయించి వచ్చిన మొత్తాన్ని పరస్పరం పంచుకున్నట్లు దర్యాప్తులో బయటపడింది. ఈ అక్రమాలను గుర్తించిన జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఎస్. నరసింహా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. విచారణలో సుమారు రూ.91 లక్షల ప్రభుత్వ నిధులు అక్రమంగా మళ్లించినట్లు నిర్ధారణ అయింది. ఈ కేసులో ఉత్కం విజయ్, కమ్మరి రాజశేఖర్, చెపూరి మధుకర్, వాసాల గణేష్, గాజుల నవీన్‌లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, సంబంధిత పత్రాలు, రూ.14,16,800 నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే వారి బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.46,21,358 మొత్తాన్ని ఫ్రీజ్ చేసి రిమాండ్‌కు తరలించారు.

### స్వాధీనం/ఫ్రీజ్ చేసిన మొత్తాలు:

ఉత్కం విజయ్ వద్ద నుంచి రూ.2,85,400 నగదు స్వాధీనం, ఖాతాలోని రూ.37,65,358 ఫ్రీజ్.
వాసాల గణేష్ వద్ద నుంచి రూ.9,81,400 నగదు స్వాధీనం, ఖాతాలోని రూ.4,68,555 భార్య సునీత ఖాతాలోని రూ.8,67,711 ఫ్రీజ్.
కమ్మరి రాజశేఖర్ వద్ద నుంచి రూ.1,50,000 నగదు స్వాధీనం.
ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నకిలీ పత్రాలు సృష్టించి, ధాన్యాన్ని అక్రమంగా విక్రయిస్తూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన ఈ కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# నిరాహార దీక్ష చేస్తా: కాంగ్రెస్ ప్రభుత్వానికి కవిత వార్నింగ్

-మొదటిపేజీ తరువాయి : సింగరేణి ‘బాయిబాట’ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేటీకే-5 గనిని సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సింగరేణిలో మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకుని పెండింగ్‌లో ఉన్న దాదాపు 1200 మంది వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఒక నెల రోజులు టైమ్ ఇస్తున్నామని, ఆలోగా ప్రక్రియ పూర్తి చేయకపోతే జూలై 20 నుంచి తాను నిరాహార దీక్షకు కూర్చుంటానని హెచ్చరించారు. సింగరేణిలో ఏ చిన్న పని జరగాలన్నా నేరుగా డిప్యూటీ సీఎం ఆఫీస్ నుంచే లంచాలు అడుగుతున్నారంటూ కవిత సంచలన ఆరోపణ చేశారు. కాంగ్రెస్ పాలనలో లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల్లోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. మొన్న జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడికి తీవ్ర గాయాలవడానికి యాజమాన్యం వాడుతున్న నాసిరకం డిటోనేటర్లే కారణమన్నారు. గనుల లోపల పని చేసే కార్మికులకు కనీసం స్వచ్ఛమైన గాలి, మంచి నీరు కూడా ఇవ్వకుండా అధికారులు కక్కుర్తి పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ మరో బహిరంగ లేఖ..

-మొదటిపేజీ తరువాయి : హైదరాబాద్ మెట్రో రైలు అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో బహిరంగ లేఖ రాశారు. మెట్రో పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం కావాలని అన్నారు. మెట్రో ఫేజ్-2, ఫైనాన్సింగ్‌పై చర్చకు సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీకి సమయం కేటాయించాలని సీఎం రేవంత్ కోరారు. ఇద్దరం కలిసి రైల్వే మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు. సంబంధిత ఒప్పందాల పత్రాలతో సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తెలంగాణకు హైదరాబాద్ మెట్రో కీలక మౌలిక వసతి ప్రాజెక్టని ఈ సందర్భంగా లేఖలో సీఎం పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పెండింగ్ అంశాలకు త్వరితగతిన పరిష్కారం అవసరమని చెప్పుకొచ్చారు. కాగా, ఈనెల 16వ తేదీన కూడా హైదరాబాద్ మెట్రో రైలు అంశంపై కిషన్ రెడ్డికి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి ఏ మీటింగ్‌కైనా తాను సిద్ధమేనని రేవంత్ అన్నారు. రైల్వే మంత్రితో వీలైనంత త్వరగా సమావేశం ఏర్పాటు చేయించాలన్నారు. ఆ సమావేశానికి సంబంధించి కిషన్ రెడ్డి పిలుపు కోసం తాను ఎదురు చూస్తానని పేర్కొన్నారు. ఇందుకు ఆయనతో వ్యక్తిగత భేటీకి సిద్ధమేనని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# 27 లక్షల మంది విద్యార్థులకు విజయ పాలు అందిస్తాం: భట్టి విక్రమార్క

-మొదటిపేజీ తరువాయి : రాష్ట్రంలో పాల ఉత్పత్తిపై సమగ్ర నివేదిక కోరారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టివిక్రమార్క మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు విజయ డెయిరీ పాలు అందజేస్తామని చెప్పుకొచ్చారు. పాడి రైతులకు బకాయిలు లేకుండా చెల్లింపులు చేస్తామని తెలిపారు. రైతులకు సమయానికి బిల్లులు చెల్లించాలని సంబంధిత పాలిచ్చే పశువుల అసలు సంఖ్య గుర్తించాలని అధికారులకు మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పాడి పరిశ్రమే వెన్నెముక అని వ్యాఖ్యానించారు. రైతులకు అదనపు ఆదాయ వనరుగా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. పాల ధరలపై స్పష్టమైన విధానం అవసరమని అన్నారు. సంక్షేమ శాఖల నుంచే నేరుగా బిల్లుల చెల్లింపులు చేయాలని ఆదేశించారు. రైతులకు బకాయిలు లేకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని చెప్పారు. తెలంగాణలో పాల ఉత్పత్తి పెంపునకు ఆధునిక విధానాలు పాటిస్తామని వెల్లడించారు. పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ చర్యలు చేపడతామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# చండూరు ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ చెరుపల్లి ఆంజనేయులు





చండూరు తెలంగాణ పత్రిక జూన్ 20

చండూరు ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ గా ఉన్న కోడి సుష్మ చండూరు మున్సిపాలిటి కౌన్సిలర్ గా ఎన్నిక అయి ఉన్నందున చండూరు ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో శనివారం చండూర్ ఎఫ్ ఎస్ సి ఎస్ నాన్ ఆఫీసియల్ సభ్యుల నుండి ఒకరిని చైర్మన్ గా ఎన్నుకునే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు నిర్వహించారు.. గట్టుపల్ గ్రామానికి చెందిన డైరెక్టర్ చెరుపల్లి ఆంజనేయులు ను చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా అతనిని ఎనిమిది మంది డైరెక్టర్లు ఆమోదించడంతో చైర్మన్ గా ఎంపికయ్యారు... ఎంపిక ప్రక్రియను జిల్లా సహకార శాఖ అధికారి ఆదేశాల మేరకు ఎఫ్ ఎస్ సి ఎస్ అధికారులు ఈ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశారు చండూరు ఎఫ్ ఎస్ సి ఎస్ లో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా గట్టుపల్ కు చెందిన దుబ్బ రాములు అనే డైరెక్టర్ డిఫాల్ట్ అవ్వడం, కోడి సుష్మ కౌన్సిలర్ గా ఎన్నిక కావడంతో 11 మంది డైరెక్టర్లు ఉన్నారు.. వీరిలో 8 మంది చెరుపల్లి ఆంజనేయులుకు ఆమోదం తెలపడంతో చెరుపల్లి ఆంజనేయులు ను చైర్మన్ గా ఎంపిక చేయడం జరిగింది చైర్మన్ ఎంపికైన చెరుపల్లి ఆంజనేయులుకు, మాజీ చైర్మన్ కోడి సుష్మ, పాటు డైరెక్టర్లు చండూరు మండల, పట్టణ,ప్రముఖులు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ డిసిసిబి మాజీ అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, పట్టణ నాయకులు, చండూర్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రోడ్డుకి ట్రంప్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ నల్ల జెండాలతో ప్రదర్శన





తెలంగాణ పత్రిక దమ్మపేట జూన్ 20

హైదరాబాద్ ఫైనాన్స్ డిస్ట్రిక్ట్, నానక్ రామ్ గూడ ప్రాంతంలోని అమెరికన్ కాన్సులేట్ ప్రాంతంలో ఉన్న రోడ్డుకు అమెరికా అధ్యక్షులు డ్రోనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం తగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్‌అన్నారు . ముఖ్యమంత్రి ఈనిర్ణయాన్నిఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం నల్ల జెండాలతో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ నేడు అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాల సంపదను కొల్లగొట్టడానికి ప్రజల, కార్మికుల మీద యుద్ధాలను, యుద్ధ భారాలను రుద్దుతున్నది. ప్రపంచ ప్రజల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నది. మనదేశం మీద ట్రంప్ ఆంక్షలు ప్రపంచ,భారత దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయి. ట్రంప్ చర్యలకు కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ సహకారం తోడవటంతో, ఆ చర్యలను ఖండించకుండ, మౌనంగా ఉండటం వల్ల మన దేశం కూడా నష్టపోతున్నది. మోడీ ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదంతో అంటకాగుతూ దేశ స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమత్వానికి భంగం కల్గిస్తు న్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరా బాద్ రోడ్ కి ట్రంప్ పేరు పెట్టి తన గురు భక్తి చాటుకుంది. బిజెపి బాటలోనే ఈ నిర్ణయం వుండటం అత్యంత ఆక్షేపణీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఐ టి యు మండల కన్వీనర్ మురహరి రఘు,అనిల్, నాగరాజు మదు, పుల్లారావు,తదితరులు పాల్గొన్నారు.

# "నేనుసైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యం తో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి





-గంజాయి,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలి
-గంభిరావుపేట పోలీస్ స్టేషన్ నితనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా శనివారం గంభిరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తు బాధితులకు చట్టపరిధిలో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు.

నేనుసైతం కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలకు నేరాల నియంత్రణలో,కేసుల చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శిస్తు ప్రజలతో మమేకం అవుతూ సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలు , గంజాయి , డ్రగ్స్ వలన కలుగు అనర్థాలపై విస్తృతంగా అగహన కల్పించాలన్నారు. గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి, ప్రస్తుతం వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణ అమలు చేయాలి

-ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి
-బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



దేవరకొండ జూన్ 20 (తెలంగాణ పత్రిక)

:ప్రైవేట్ పాఠశాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని,వాటిని వెంటనే నియంత్రించాలనుని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ కోరారు.శనివారం బిఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేద,మధ్య తరగతి ప్రజలకు ప్రైవేట్ స్కూల్లో చదివించాలి అనే ఆశ ఉంటుంది,కానీ ప్రైవేట్ స్కూల్ యజమానాలు ఫీజు లను విచ్చలవిడిగా పెంచి,విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తునారు అని ఆయన ఆరోపించారు.వీటిని నియంత్రించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది అని తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.వాటిని కూడా పరిశీలించి వెంటనే సమస్యలను పరిష్కరించాలనీ ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ దేవరకొండ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్,ఎస్.కె జమీర్ బాబా,పంది హరికృష్ణ,బత్తుల ఆంజనేయులు,కొర్ర రాజేష్,రాఖీ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య వాహనాలకు మరమ్మత్తులు చేపట్టాలి అధికారులకు ఆదేశించిన



## మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య నిర్వహణ వాహనాలను పటిష్టంగా ఉంచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అధికారులను ఆదేశించారు. పాడైపోయిన, మరమ్మత్తులు అవసరమైన ట్రాక్టర్లు, ఆటోలను గుర్తించి వాటి మరమ్మత్తులకు సంబంధించిన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు.శనివారం స్థానిక సినారె కళామందిర్ ప్రాంగణంలో మున్సిపల్ పారిశుధ్య నిర్వహణ వాహనాల స్థితిగతులను మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదీర్ పాషాతో కలిసి చైర్‌పర్సన్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ.. పట్టణంలో చెత్త సేకరణకు వినియోగించే ట్రాక్టర్లు, టాటా ఏస్ వాహనాలు సక్రమంగా పనిచేయడం ఎంతో అవసరమని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో వాహనాల పాత్ర కీలకమని, వాటి నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొంటూ, వాహనాల మరమ్మత్తుల అంశాన్ని పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మరమ్మత్తులు పూర్తయిన వెంటనే వాహనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి పట్టణంలో చెత్త సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదీర్ పాషా, సానిటరీ ఇన్స్పెక్టర్ రదం శ్రీనివాస్, ఏఈ నరసింహ స్వామి, ఎస్కె ఉమర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ ఆలయ పవిత్రతను కాపాడాలి

-మూత్రశాలలను వేరే ప్రాంతానికి తరలించాలి : విశ్వహిందూ పరిషత్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక

పాత బస్టాండ్‌లో వెలసిన శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం పవిత్రతను కాపాడాలని, ఆలయ గోడకు ఆనుకుని ఉన్న మూత్రశాలలను పునర్నిర్మించకుండా వేరే ప్రాంతానికి తరలించాలని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంస్థ పట్టణ అధ్యక్షుడు గుంటుక పురుషోత్తం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గుంటుక పురుషోత్తం మాట్లాడుతూ.. గతంలో సులభ్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఆలయ గోడకు ఆనుకుని నిర్మించిన మూత్రశాలలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, ప్రమాదవశాత్తూ కూలిపోయాయని తెలిపారు. వాటిని తిరిగి అదే ప్రదేశంలో నిర్మించడం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయ పవిత్రతకు భంగం కలగకుండా ఉండటంతో పాటు స్థానిక ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండే విధంగా ఈ మూత్రశాలలను శాశ్వతంగా వేరే ప్రాంతానికి తరలించాలని కోరారు. ఈ విషయమై గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు వినతులు సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.ప్రజల మనోభావాలను గౌరవిస్తూ అధికారులు తక్షణమే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రం విజయరామరాజు, నాగుల శ్రీనివాస్, కోడం రవి, అక్కరం అశోక్, సుంకోజు రమేష్ చారి, గుడ్ల విష్ణు, జిందం రవీందర్ తదితర వీహెచ్‌పీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు



మంగపేట,జూన్,20(తెలంగాణ పత్రిక)

ఉద్యమకారుడు, మంగపేట మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మలికంటి శంకర్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. శనివారం వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మల కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అంతా కలిసి బాధిత కుటుంబానికి రూ.20,000 (ఇరవై వేల రూపాయలు)ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ కాలం నుండి పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి మలికంటి శంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు. వారి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొంటూ.. శంకర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మంగపేట మండల మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జిల్లా సీనియర్ నాయకులు కుడుముల లక్ష్మి నారాయణ (నాయకులు), ములుగు జిల్లా సీనియర్ నాయకులు వత్సవాయి శ్రీధర్ వర్మ, తుమ్మ మల్లారెడ్డి, యడ్లపల్లి నర్సింహ రావు, చిలకమర్రి రాజేందర్, కర్రీ శ్యాంబాబు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధం

-రబీంద్ర లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

ముధోల్:20జూన్(తెలంగాణ పత్రిక)



మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధమని రబీంద్ర ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ అన్నా రు.శనివారం ముందస్తుగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం లోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు తడాసనం, కటి చక్రాసనం, భుజంగాసనం,పవన ముక్తా సనం, వజ్రాసనంతో పాటు సూర్య నమస్కారాలను నేర్పించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. యోగా అనేది శారీరక మానసిక వికాసానికి ఔషధంలాంటిదని అన్నారు. యోగ సర్వాంగీన వికాసానికి తోడ్పడు తుందని యోగ ద్వారా రోగాలను దూరం చేయొచ్చన్నారు. యోగ భారతదేశంలో ప్రపంచానికి అందిం చిన ఔషధం అని పేర్కొన్నారు. యోగాలో మా పాఠశాల నుండి వి ద్యార్థులు రాణిస్తున్నట్లు ఈ సంద ర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో యోగ గురువు ఉప్పు రవీందర్,పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ తో పాటువిద్యార్థులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు పెంచాలి వేములవాడ ఏరియా

## ఆసుపత్రి అధికారి, సిరిసిల్ల మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక

ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పేషెంట్ కేర్, శానిటేషన్, స్వీపర్స్, సెక్యూరిటీ తదితర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ ు హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (జు×ఖు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేములవాడ ఏరియా ఆసుపత్రి అధికారి, సిరిసిల్ల మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్‌లకు వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరామ్ సదానందం, అన్నల్ దాస్ గణేష్ మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాన్ని రూ.26,000లకు పెంచాలని డిమాండ్ చేశారు. జీవో నెం.60 ప్రకారం రూ.15,600 వేతనం చెల్లించాల్సి ఉన్నప్పటికీ ప్రస్తుతం కార్మికులకు కేవలం రూ.11,000 మాత్రమే అందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.పీఎఫ్, ఈఎస్ఐ పేరుతో కాంట్రాక్టర్లు కార్మికుల వేతనాల నుంచి అక్రమంగా కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. 20 నుంచి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కార్మికులకు సైతం కనీస వేతనాలు సకాలంలో అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హైదరాబాద్‌లోని డైరెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా సందర్భంగా జూన్ నెల నుంచి వేతనాలు పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఉత్తర్వులు విడుదల చేయలేదని అన్నారు. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**యూనియన్ ప్రధాన డిమాండ్లు**

- కనీస వేతనం రూ.26,000లకు పెంచాలి.
- పీఎఫ్, ఈఎస్ఐ నిబంధనలు పూర్తిగా అమలు చేయాలి. యజమాని వాటాను ప్రభుత్వమే చెల్లించాలి.
- ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలి.
- ఉద్యోగ భద్రత కల్పించి కాంట్రాక్టర్ల వేధింపులను అరికట్టాలి.
- ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ సౌకర్యాలు కల్పించాలి.
- వార్షిక వేతన ఉత్తర్వుల ప్రకారం సెలవులు అమలు చేయాలి.
- యూనిఫాం, రక్షణ పరికరాలు, భోజనశాల, విశ్రాంతి గదులు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలి.

భవిష్యత్ కార్యాచరణలో భాగంగా జూన్ 22న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, జూన్ 25, 26 తేదీల్లో ఆసుపత్రుల వద్ద రిలే నిరసన దీక్షలు, జూన్ 30న ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు యూనియన్ ప్రకటించింది.సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని యూనియన్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు మారవేణి మహేష్, బండారి హరీష్ కుమార్, సుంకపక మౌనిక, ఈ. రాధ, పూలి శారద, కె. రూప, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

-వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి

నిత్యావసర సరుకుల పంపిణీ





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని "మా" అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సందర్శించారు.ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులతో ఎస్పీ ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బియ్యం, కిరాణా సరుకులు, ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ.. సమాజంలో వృద్ధులు, నిరాశ్రయులు, అనాథల సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వృద్ధులకు సేవ చేయడం గొప్ప మానవతా ధర్మమని, వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. అవసరమైన వారికి సహాయం అందించడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రజల భద్రతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పోలీసులు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ వెంకటేష్, ఎస్ఐ శ్రీకాంత్, వృద్ధాశ్రమ సభ్యులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే, భూసేకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలి







-అక్కినేపల్లి, లింగంపల్లి ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో

పరిశీలన నిర్వహించిన జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 20

జిల్లాలో ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే, నాన్-క్యాడస్ట్రల్ సర్వే, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియలను వేగవంత ంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం దమ్మపేట మండలంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలం అక్కినేపల్లి గ్రామంలో చేపడుతున్న నాన్-క్యాడస్ట్రల్ సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రక్రియ, భూముల హద్దుల గుర్తింపు, రికార్డుల నమోదు విధానాలను అడిగి తెలుసుకుని పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం దమ్మపేట మండలం లింగంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1458లో కొనసాగుతున్న ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. అటవీ రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించి, భూముల సరిహద్దుల నిర్ధారణలో ఖచ్చితత్వం పాటించాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు వివరాలు అందిస్తూ అక్కినేపల్లి గ్రామ పరిధిలో సుమారు 4,400 ఎకరాల విస్తీర్ణంలో ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే పనులు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం పనులు ప్రణాళికాబద్ధంగా జరుగుతు న్నాయని తెలిపారు. మరో రెండు నెలల్లో సర్వే ప్రక్రియను పూర్తిచేయనున్నట్లు వివరించారు. దమ్మ పేట తహసీల్దార్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ను మ్యాప్ ద్వారా పరిశీలించి, ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, సర్వే, సరిహద్దుల నిర్ధారణ అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రాజెక్టు పనులకు ఎటువంటి అవరోధాలు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే ద్వారా అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ధారణ కావడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే వివాదాలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే భూసేకరణ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి మధు, దమ్మపేట తాసిల్దార్ రామ్ నరేష్, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రావు,సర్వేయర్ నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ముధోల్ సీడిపీవో యం.రాజశ్రీ



-ముధోల్ ప్రాజెక్టు సమావేశం

ముధోల్: 20జూన్(తెలంగాణ పత్రిక)

ముధోల్ ఐసిడిఎస్ కార్యాలయ సీడీపీవో యం.రాజశ్రీ ఇటీవల ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఇంతకు ముందు ఇక్కడ సీడిపిఓగా పనిచేసిన సరోజిని నిజామాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. భైంసాలో సీడిపివోగా విధులు నిర్వహించిన యం.రాజశ్రీ ముధోల్ సీడిపివోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. శనివారం ముధోల్ ఐసీడీఎస్ పరిధిలోని బాసర,ముధోల్, లోకేశ్వరం, తానూరు మండలాల టీచర్లకు ఆయాలకు ప్రాజెక్టు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా సీడీపీవో రాజశ్రీ బాధ్యతలు చేపట్టడంతో సూపర్వైజర్లు,టీచర్లు, ఆయా లు ఘనంగా శాలువాతో సన్మానించి మిఠాయిలను తినిపించారు. అనంతరం సీడీపీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన భోదనను అందించాలన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టికాహారం అందించేందుకు కృషి చేయాలన్నారు. అంగన్వాడిల బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు నికిత, మీనా,ఉమా, సలోఖ్య తోపాటు టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ఏరియాలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా కార్యక్రమం నిర్వహణ








భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 20

శనివారంన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థలలో యోగా ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు సింగరేణి సంస్థ చైర్మన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ దిశానిర్దేశాలతో సంస్థ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించ బడినవి. అదేవిధంగా శనివారం ఉదయం 08.00 గంటలకు రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్ ప్రాంగణంలో భారీ యోగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరై యోగా సాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగా (యోగ ఫర్ వెల్తింగ్ ఏజింగ్)" అనే థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు జీవన నాణ్యత మెరుగుపడు తుందని పేర్కొన్నారు. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యవం తమైన, చురుకైన జీవన విధానాన్ని కొనసాగిం చేందుకు యోగా ఎంతో దోహదపడు తుందని తెలిపారు. ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా నిర్వహి స్తున్న ఈ యోగా కార్యక్రమాలు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి దోహదపడతాయని అన్నారు. యోగా ద్వారా ఒత్తిడిని అధిగమించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, సంస్థ ఉద్యోగుల సంక్షేమం ఆరోగ్య పరిరక్షణకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయాన్ని యోగా సాధనకు కేటాయించాలని, సురక్షితమైన పని విధానాలను పాటిస్తూ ఆరోగ్యవంతమైన జీవనశైలితో ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఉద్యోగులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎం. షాలేం రాజు తో పాటు ఎస్ఓ టు జీఎం ఎం. గోవిందరావు , ఏఐటీయూసీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రాములు , ఐఎన్‌టీయూసీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ (సీఎంఓఏఐ) జనరల్ సెక్రటరీ ఉపేందర్ , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వరరావు పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి , ఏరియా ఇంజనీర్ రామకృష్ణ ఎంవీటీసీ మేనేజర్ లక్ష్మణ్ , వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు అప్రెంటిస్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# "సార్" కార్యక్రమం పై అవగాహన

-ముఖ్య అతిథులుగా బాన్సువాడ ఆర్డీఓ ఏ. రవీందర్ రెడ్డి.

పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 20 .






పోతంగల్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఉమ్మడి మండలాల బూత్ స్థాయి అధికారులకు ,బూత్ స్థాయి ఏజెంట్లకు, బిఎల్ఓ సూపర్వైజర్లకు "సార్" కార్యక్రమం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాన్సువాడ ఆర్డీఓ ఏ. రవీందర్ రెడ్డి హాజరై శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి బూత్ స్థాయి అధికారులకు బూతు స్థాయి ఏజెంట్లకు బిఎల్ఓ సూపర్వైజర్లకు ఈ నెల 25 నుండి జూలై నెల 24 తారీకు వరకు జరగబోయే ఇంటింట సర్వే యానిమేషన్ పంపిణీ ఫారాలను ఏ విధంగా పూర్తి చేయాలో వివరించారు. బిఎల్ఓలకు యాప్ పై అవగాహన కల్పిస్తూ వివరాలను తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల తహసిల్దార్లు సందీప్ గంగాధర్ నాయబ్ తహసిల్దార్ మధు అజీజ్ ఉమ్మడి మండలాల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విజయ్ సునీల్ బూత్ లెవెల్ ఏజెంట్లు బిఎల్వోలు బిఎల్ఓ సూపర్వైజర్లు నాయకులు మాజీ జెడ్.పీ.టి.సి. పుప్పాల శంకర్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచులకు అధికారాలు, గుర్తింపు కల్పించాలని డిమాండ్

-ఈ నెల 25న 'హలో ఉప సర్పంచ్.. చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక




పంచాయతీరాజ్ వ్యవస్థలో భాగంగా ఎన్నికైన ఉప సర్పంచులకు తగిన గుర్తింపు, అధికారాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'హలో ఉప సర్పంచ్.. చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఉప సర్పంచుల సంఘం పిలుపునిచ్చింది.సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప సర్పంచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉన్న చెక్ పవర్ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.చెక్ పవర్ రద్దు అంశంపై అనేక వార్తలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారమే తాము ఎన్నికయ్యామని, ఎన్నికల అనంతరం కొత్త నిబంధనలు తీసుకురావడం సరికాదని పేర్కొన్నారు. మార్పులు చేయాల్సి ఉంటే ఎన్నికలకు ముందే ప్రకటించాల్సి ఉందన్నారు. శిలాఫలకాలపై సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్, సంబంధిత వార్డు సభ్యుల పేర్లు తప్పనిసరిగా ఉండాలని, ముఖ్యమైన పంచాయతీ తీర్మానాల్లో ఉప సర్పంచ్ సంతకం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఉప సర్పంచులకు ప్రత్యేక ఛాంబర్లు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే ఉప సర్పంచులకు నెలకు రూ.5,000, వార్డు సభ్యులకు రూ.3,000 గౌరవ వేతనం అందించాలని, ప్రజాప్ర తినిధులుగా తమకు తగిన గౌరవం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఉప సర్పంచులందరూ తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమం ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, కేవలం ఉప సర్పంచుల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసమేనని స్పష్టం చేశారు. ఈ నెల 25న నిర్వహించే హైదరాబాద్ చలో కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉప సర్పంచులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గాంధీజీ విద్యాసంస్థలు

-దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి..
-చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 20






చండూరు: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు గాంధీజీ విద్యాసంస్థల్లో విద్యార్థులతో ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలు, ప్రాణాయామాలు చేసి యోగా యొక్క విశిష్టతను చాటిచెప్పారు. గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు శారీరకంగా దృఢంగా, మానసికంగా ప్రశాంతంగా ఉండాలంటే యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగా మాస్టర్ బోడ సాయిరాం ఆధ్వర్యంలో ముందుగా శరీరాన్ని సిద్ధం చేసే వార్మ్-అప్ వ్యాయామాలు నిర్వహించారు. అనంతరం తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, భుజంగాసనం, వజ్రాసనం, పద్మాసనం వంటి వివిధ యోగా ఆసనాలను అభ్యసించారు. అలాగే ప్రాణాయామం, అనులోమ-విలోమం, భ్రమరి వంటి శ్వాస వ్యాయామాలను చేసి యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలికి యోగా ఎంతగానో దోహదపడుతుందనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న గారు, ప్రిన్సిపల్ జానీ సార్, ప్రైమరీ ప్రిన్సిపల్ పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలు, ప్రాణాయామాలు నిర్వహించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## కస్తూర్బా బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

-హిందీ ఉపాధ్యాయురాలు, హెడ్ కుక్ పోస్టుల భర్తీకి ఈ నెల 26 వరకు అవకాశం
-ప్రిన్సిపల్ ఫాతిమా బేగం

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 20 (తెలంగాణ పత్రిక):




వెల్దుర్తి: వెల్దుర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఫాతిమా బేగం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలి పోస్టు ఖాళీగా ఉందని, సంబంధిత విభాగంలో పట్టభద్రులై బీఈడీ పూర్తి చేసి బోధనా అనుభవం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే హెడ్ కుక్ పోస్టు కూడా ఖాళీగా ఉందని, పదో తరగతి ఉత్తీర్ణులై 21 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి వంట చేసే అనుభవం ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోపు తమ దరఖాస్తులను వెల్దుర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సమర్పించాలని ప్రిన్సిపల్ ఫాతిమా బేగం తెలిపారు. పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాలను పాఠశాల కార్యాలయంలో పొందవచ్చని పేర్కొన్నారు.

## జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెషలిస్ట్ సేవలు ప్రారంభం

-పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం.
-ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్ రెడ్డి.

జగిత్యాల ప్రతినిధి, జూన్ 20 (తెలంగాణ పత్రిక)



జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో తెలంగాణ ప్రభుత్వ అనుమతితో స్పెషలిస్ట్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఓల్డ్ ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ టి. విజయ్ రెడ్డి తెలిపారు.డాక్టర్ విజయ్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజ్, ఆసుపత్రి మంజూరు వచ్చిన తర్వాత ట్రామా, క్రిటికల్ కేర్, మాత శిశు ఆసుపత్రి, జనరల్ సర్జరీ ఇంప్రూవ్ అయ్యాయని తెలిపారు.వేసవి కాలంలో వడదెబ్బ కేసులు క్రిటికల్ కేర్ కు చాలా వచ్చాయాని, అదనపు బెడ్లు వేసి నయం చేశామన్నారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో వైద్యం అందించడమే లక్ష్యమని చెప్పారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అధిక ఖర్చు పెట్టుకోకుండా, ఇక్కడే అన్ని రకాల స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా పొందవచ్చన్నారు. ఆసుపత్రిలో అవసరమైన పరికరాలు, మందులు అందుబాటులో ఉంచామని, 24/7 ఎమర్జెన్సీ సేవలు కూడా కొనసాగుతున్నాయని వివరించారు. రోగులు ఎలాంటి ఇబ్బంది పడకుండా సిబ్బంది సహకారం అందిస్తారని, ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విజయ్ రెడ్డి కోరారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హస్మత్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో యోగా కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ హస్మత్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగాను పతంజలి మహర్షి 5 వేల సంవత్సరాల క్రితమే ప్రపంచానికి అందించారని తెలిపారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడులను అధిగమించి ఆనందమయ జీవితం గడపాలంటే ప్రతి ఒక్కరికీ శారీరక, మానసిక దృఢత్వం అవసరమన్నారు.ప్రతిరోజూ యోగాభ్యాసం, ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులు బాబు రావు, రాంకిషన్ జీ, బాలరాజ్, యోగానంద రాజు తదితరులు, అలాగే పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు విత్తన శుద్ధికి ప్రాధాన్యతను ఇవ్వాలి

-వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త, అధిపతి ఆకుల దినేష్

ముధోల్:20జూన్(తెలంగాణ పత్రిక)

రైతులు విత్తన శుద్ధికి ప్రాధాన్యతను ఇవ్వాలని ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త, అధిపతి ఆకుల దినేష్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం లో ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వల్ల ఆలస్యంగా రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయని సోయా చిక్కుడు, కంది సాగు చేపట్టే రైతులు సలహా సూచనలు పాటించాలని అన్నారు. నిర్మల్ జిల్లాలో 3- 5 సెంటీమీటర్ల వర్షపాతం ఆయా మండలాల్లో నమోదయిందని, ఎల్ నినో ప్రభావం వల్ల అధిక వర్షపాతం లేదా లోటు వర్షపాతంతో సోయచిక్కుడు, కంది పంటలలో మొలకల శాతం తగ్గే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో రైతులు విత్తన శుద్ధి చేయడం వల్ల నీల ద్వారా వ్యాపించతిగుళ్ల నివారించడంతోపాటు మొక్కలు ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. మొలక దశలోనే మొక్కలు బలంగా ఎదిగి వర్షాల నిశ్చిత పరిస్థితులను తట్టుకునే శక్తి పొందుతాయని అన్నారు. విత్తన శుద్ధి చేసిన విత్తనాలు సమానంగా మొలకెత్తడంతో పాటు ఆరోగ్యకరమైన మొక్కల



సంఖ్య, దిగుబడును మెరుగుపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. రైతులు విత్తనశుద్ధిలో కింది పద్ధతులను పాటించినట్లయితే మంచి ఫలితాలను సాధించవచ్చు అని శాస్త్రవేత్త ఆకుల దినేష్ సూచించారు.

**సోయా చిక్కుడులో విత్తన శుద్ధి :**

సోయా చిక్కుడులో తెగుల నుండి రక్షణ, అధిక దిగుబడి కి తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలన్నారు. ముందుగా ప్రతి కిలో విత్తనానికి 1 మి.లి పెన్ఫ్లూఫెన్ 13.28% డబ్ల్యూ/డబ్ల్యూం ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ 13.28% డబ్ల్యూ డబ్ల్యూ లేదా 2 గ్రాముల థైరమ్ (75 డబ్ల్యూ.పీ) లేదా 1 గ్రాము కార్బండిజమ్ (50% డబ్ల్యూ.పీ) లేదా 2 గ్రాముల థియోఫానేట్ మిథైల్ 45% (ం) పైరాక్లోస్ట్రోబిన్ 5% ఎఫ్.ఎస్. లేదా 1.5 గ్రాముల కార్బాక్సిన్ 37.5% (ం) థైరమ్ 37.5% డి.ఎస్. లేదా 1.5 మి.లి. ఇమిడాక్లోప్రిడ్ (గాచో 600 ఎఫ్.యస్) తో విత్తన శుద్ధి చేయాలి. చివరిగా విత్తే గంట ముందు ప్రతి 10 కిలోల విత్తనానికి 200 గ్రాముల బ్రాడిరైజోబియం జపానికం కల్చరును నీరు, జిగురుతో కలిపి విత్తన శుద్ధి చేయాలి. విత్తే దూరం నల్లరేగడి భూముల్లో 45ఞ5-10 సెం.మీ., తెలిక భూముల్లో 30ఞ10 సెం.మీ ఉండేలా విత్తుకోవాలి.

**కంది పంటలో విత్తనశుద్ధి:**

మెరుగైన విత్తనాలకు థైరామ్ (లేదా) కాప్టాన్ ఒక కిలో విత్తనానికి 3 గ్రాముల చొప్పున పట్టించాలి. ఆ తర్వాత విత్తుకోవాలి. విత్తే ముందు, 200 నుండి 400 గ్రాముల రైజోబియంను ఒక కిలో విత్తనానికి కలిపి విత్తుకోవాలి. ఖరీఫ్ నల్లరేగడి భూముల్లో సాళ్లకు సాళ్లకు మధ్య 150 లేదా 180 సెం.మీ., ఎర్ర చల్క భూముల్లో సాళ్లకు సాళ్లకు మధ్య 90 లేదా 120 సెం.మీ. మొక్కకు మొక్కకు మధ్య 20 సెంటీమీటర్ల ఉండేలా విత్తుకోవాలి

# రైతులకు యూరియా సులభంగా అందేలా బుకింగ్ యాప్ ప్రారంభం

-ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 20:(తెలంగాణ పత్రిక):-

రైతులకు యూరియా ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా చేయాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన యూరియా బుకింగ్ యాప్‌ను ఈరోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగంలో సాంకేతికతను వినియోగిస్తూ పలు సంస్కరణలు తీసుకువస్తోందని తెలిపారు. యూరియా కోసం రైతులు అనవసర ఇబ్బందులు పడకుండా, సమయానికి ఎరువులు అందేలా ఈ యాప్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈరోజు యూరియా స్టాక్ పూర్తయ్యే వరకు బుకింగ్ ప్రక్రియ ఓపెన్‌లో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే రేపటి నుంచి ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు ఒకసారి సాయంత్రం 6 గంటలకు మరోసారి యాప్‌లో బుకింగ్‌లు ఓపెన్ అవుతాయని చెప్పారు. రైతులు ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన మేరకు యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా రైతులకు ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు, సరఫరా ప్రక్రియ వేగవంతమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిమాణిక్యం గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

-ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 20:(తెలంగాణ పత్రిక):-

ప్రగతి సింగిడి. జనంతో మాట, పల్లె బాట"కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నిన్న రాత్రి గ్రామంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై గ్రామ ప్రజల సమస్యలు అవసరాలు, అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోనే రాత్రి బస చేసి ప్రజలతో మమేకమయ్యారు. ఈరోజు ఉదయం గ్రామంలో నిర్మాణం పూర్తయిన 16 ఇందిరమ్మ ఇళ్లను





లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు సొంత ఇంటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మరియు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. తదుపరి గ్రామ పర్యటనలో భాగంగా ప్రజల నుంచి సేకరించిన సమస్యలను సమీక్షించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాపాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాభివృద్ధి మరియు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో శనిగకుంట ప్రభుత్వ పాఠశాల

మంగపేట జూన్20 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వాలు విద్యా వ్యవస్థకు పెద్దపీట వేస్తున్నామని చెప్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పల్లెటూరి పిల్లల చదువులు సమస్యల వలయంలో కొట్టుమిటుడుతున్నాయి. దీనికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది ములుగు జిల్లా మంగపేట మండలంలోని శనిగకుంట గ్రామ పాఠశాల. ఈ గ్రామంలోని ప్రభుత్వ బడికి కనీస సౌకర్యాలు లేకపోవడంతో పేద విద్యార్థులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మా గ్రామంలో స్కూల్ బిల్డింగ్ లేకపోవడం వల్ల పిల్లలు కూర్చోవడానికి, చదువుకోవడానికి సరైన వసతి కరువైందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు గ్రామంలో బడి ఉందా లేదా అనేలా పరిస్థితి తయారైందని, వర్షాకాలంలో మరియు ఎండ తీవ్రతకు పిల్లలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావని స్థానికులు వాపోతున్నారు. భవన సమస్యతో పాటు పాఠశాలలో విద్యాబోధన కూడా అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుతం ఈ పాఠశాలలో కేవలం ఒకే ఒక్క ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారు. ఆ ఒక్క టీచరే అన్ని తరగతుల విద్యార్థులకు ఒకేసారి పాఠాలు



చెప్పాల్సి వస్తోంది. అంతేకాకుండా, ఆయన ఏదైనా అత్యవసర పనిపై లేదా అనారోగ్యంతో సెలవు పెడితే ఆ రోజు బడి పూర్తిగా మూతపడే పరిస్థితి నెలకొంది. దీనివల్ల పిల్లలు చదువులో వెనుకబడిపోతున్నారని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మా శనిగకుంట గ్రామ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. మా గ్రామానికి కొత్త స్కూల్ బిల్డింగ్‌ను మంజూరు చేయడంతో పాటు, వెంటనే మరొక అదనపు ఉపాధ్యాయుడిని కేటాయించి నాణ్యమైన విద్య అందేలా చూడాలి.అని గ్రామస్థులు వినమ్రంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పది లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

-కరణం శోభమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా అందజేత



పాపన్నపేట, జూన్ 20:(తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు కరణం శోభమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా శనివారం పాఠశాలలో నగదు ప్రోత్సాహకం అందజేశారు. కరణం గోపాల్ కిషన్ రావు చేతులమీదుగా ప్రథమ బహుమతిగా అవినాష్ కు రూ. 10 వేలు, ద్వితీయ బహుమతి దుర్గ ప్రసాద్ కు రూ. 5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు కరణం అనంతరావు, స్థానిక సర్పంచ్ పద్మ జగన్నాథం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూజాత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నాటు సారా విక్రయదారులపై ఎక్సైజ్ శాఖ దాడులు



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 20.

పినపాక మండల వ్యాప్తంగా అక్రమంగా నాటు సారా విక్రయాలకు పాల్పడుతున్న వారిపై ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటు సారా విక్రయిస్తున్న ఏడుగురిని గుర్తించి అదుపులోకి తీసుకుని శనివారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎదుట బైండోవర్ చేశారు.అక్రమ మద్యం విక్రయాలు, తయారీపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నాటు సారా వ్యాపారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అధికారులు హెచ్చరించారు. మండల పరిధిలో నాటు సారా తయారీ, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు కూడా అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం అందించి ఎక్సైజ్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో




ముధోల్:20జూన్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల, గిరిజన గురుకుల బాలికల పాఠశాలను శనివారం ముధోల్ ఎంపీడీవో లవ కుమార్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో వంటగది, డ్రింకింగ్ వాటర్, బాత్ రూమ్ లు విద్యార్థులకు అందజేసిన మెనూ పట్టికను పరిశీలించారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న తీరును ప్రిన్సిపాల్ సూర్య దా స్ ను అడిగి తెలుసుకున్నారు. రానున్న వర్షాకాలం దృశ్య పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీ. శ్రీనివాసరావు,జే వసంత్, మో తో పాటు తదితరులున్నారు.

# నీట మునిగి వ్యక్తి మృతి

పాపన్నపేట, జూన్ 20:(తెలంగాణ పత్రిక)





ప్రమాదవశాత్తూ చెరువులో నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో జరిగింది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా...యూసుఫ్ పేట గ్రామానికి చెందిన నర్ర రాములు(48) వ్యవసాయంతో పాటు చేపలు పడుతూ జీవితం గడుపుతున్నాడు.ఈనెల 18న చేపలు పట్టేందుకు వెళ్తున్నానని చెప్పి వలలు తీసుకొని ఇంటి నుంచి గ్రామంలో ఉన్న చెరువు వద్దకు వెళ్లాడు.చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు. ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు చుట్టూ పక్కల గాలించారు.శుక్రవారం చెరువు కట్ట మీద అతని బట్టలు, చెప్పులు, ఫోన్ కనిపించడంతో గజఈత గాళ్ళతో గాలించగా రాత్రి సమయంలో మృతదేహం లభ్యమైంది.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ప్రమాదంలో చిక్కుకున్న డ్రైవర్‌కు ప్రాణదాతగా ఎమ్మెల్యే పాయం

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 20.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం, మొండికుంట పాలవాగు వద్ద జరిగిన ఇసుక లారీ ప్రమాదంలో క్యాబిన్‌లో ఇరుక్కుపోయి తీవ్ర అవస్థలు పడుతున్న డ్రైవర్‌ను రక్షించేందుకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమయస్ఫూర్తితో స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు.అటుగా ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే పాయం ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి పరిస్థితిని పరిశీలించారు. లారీ క్యాబిన్‌లో డ్రైవర్ చిక్కుకుపోయి బయటకు రాలేని పరిస్థితిలో ఉండటాన్ని గుర్తించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెంటనే ఐటీసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రత్యేక రెస్క్యూ బృందాన్ని ఘటనాస్థలికి పంపించాలని ఆదేశించారు. ఐటీసీ రెస్క్యూ బృందం అత్యవసర పరికరాలతో వేగంగా ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు బాధితుడికి తక్షణ వైద్య సహాయం అందేలా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మానవతా దృక్పథాన్ని, సమయస్ఫూర్తిని అభినందించారు. ప్రమాద సమయంలో వెంటనే స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే సేవా తత్వాన్ని కొనియాడారు.

# దమ్మపేట కోర్టులో లోక్ అదాలత్ నిర్వహణ

-రాజీ పరిష్కారాలతో వివాదాలకు ముగింపు




తెలంగాణ పత్రిక దమ్మపేట, జూన్ 20

దమ్మపేట కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ చైర్మన్ బొమ్మతి భవాని ఆధ్వర్యంలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉన్న లోక్ అదాలత్ సేవలపై అవగాహన కల్పించారు. బొమ్మతి భవాని మాట్లాడుతూ, చిన్న చిన్న నేరాలకు సంబంధించిన కేసులను పరస్పర రాజీ ద్వారా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. అలాగే బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని వివిధ కారణాలతో దీర్ఘకాలంగా బకాయిలు చెల్లించలేకపోతున్న రుణగ్రహీతలు వన్ టైమ్ సెటిల్‌మెంట్ విధానం ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కోర్టు బయట సత్వర న్యాయం అందించడంతో పాటు సమయం, ధనం ఆదా చేయడంలో లోక్ అదాలత్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీ మోహన్, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ సుధాకర్, జనరల్ సెక్రటరీ లక్కినేని నరేంద్ర బాబు, తామ బాలరాజు, సంజయ్, ఉదయ్ కుమార్, భవానీ కృష్ణ యాదవ్, కాలం సంధ్యారాణి, లోక్ అదాలత్ సభ్యురాలు టి. అరుణ కుమారి, అశ్వారావుపేట సీఐ పింగళి నాగరాజు, పీపీ శ్రీధర్, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్

-ఏబీవీపీ మండల కన్వీనర్ పల్లె సంతోష్

పాపన్నపేట, జూన్ 20:(తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్య నిర్వీర్యం అవుతున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నాడని ప్రభుత్వ పాఠశాలల ఇత్తివేతకు కుట్ర చేస్తూ.. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడికి కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో జూన్ 23న రాష్ట్రవ్యాప్త పాఠశాలల బందుకు పిలుపునిస్తున్నట్లు మండల కన్వీనర్ పల్లె సంతోష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని కుట్ర చేస్తున్నాడని అందుకే రేషన లైజేషన్ పేరుతో 23000 పాఠశాలను మూసేందుకు కంకణం కట్టుకున్నాడని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఏజెంట్ లా వ్యవహరిస్తున్నాడని, విచ్చలవిడిగా ఫీజుల దోపిడికి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలకు ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరిచిందని ఎద్దేవా చేశారు. వెంటనే ప్రభుత్వం ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. విద్యార్థి వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ తీర్పు నిరసనగా ఈ నెల 23న ఏబీవీపీ పాఠశాలల బందుకు పిలుపునిచ్చింది. కావున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బీటీపీఎస్ కాలుష్యంపై అధికారుల సమీక్ష సమావేశం

-ఖయ్యారంలో పెరుగుతున్న కాలుష్యం పై అనేకమార్లు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు, రైతులు.

-రెండు నెలల్లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సీఈ కి ఆదేశం.

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 20.



భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న కాలుష్యంపై ప్రజలు చేసిన ఫిర్యాదుకు స్పందించిన కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఇటీవల వచ్చిన నమూనా ఫలితాల్లో కాలుష్య స్థాయిలు నిర్దేశిత ప్రమాణాలను మించాయని తేలడంతో అధికారులు సీరియస్‌గా స్పందించారు.ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ శాఖ ఐఏఎస్ అధికారి గగులోతు రవి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న నాయక్ హాజరయ్యారు. ఫిర్యాదు చేసిన ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు కూడా ఆన్‌లైన్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో పినపాక మండలం ప్రజలు ప్లాంట్ వల్ల ఏర్పడుతున్న కాలుష్యానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను అధికారులకు చూపించారు. కాలుష్య స్థాయి అన్ని పరిమితులను దాటడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని వివరించారు. నివేదికలపై స్పష్టత కోసం కాలుష్య నియంత్రణ శాఖ అధికారి జవాహర్‌ను సంప్రదించగా, సేకరించిన నమూనాల పరీక్షా నివేదికలు పూర్తిగా ప్రామాణికమైనవేనని, ప్రస్తుత కాలుష్య పరిస్థితి సంతృప్తికరంగా లేదని ఆయన స్పష్టం చేశారు. నివేదికల్లో ఎలాంటి అవకతవకలు లేవని కూడా ధృవీకరించారు.ఈ సందర్భంగా బిటిపిఎస్ సిఈ బిచ్చన్న నాయక్‌కు వచ్చే రెండు నెలల్లోపు కాలుష్యాన్ని పూర్తిగా అదుపులోకి తీసుకురావాలని ఐఏఎస్ అధికారి గగులోతు రవి ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పరిస్థితి మెరుగుపడకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అదేవిధంగా ఈ అంశాన్ని జెన్కో సిఎండి దృష్టికి తీసుకెళ్లాలని, ఉన్నత స్థాయిలో కూడా సమీక్ష జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజల ఫిర్యాదుపై అధికారులు స్పందించి కాలుష్య నియంత్రణకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే రాబోయే రెండు నెలల్లో కాలుష్య పరిస్థితిలో ఎలాంటి మార్పులు వస్తాయనే అంశంపై ప్రజలు నిఘా కొనసాగించాలని నిర్ణయించారు.

# సిరిసిల్లలో ధాన్యం కొనుగోళ్లలో భారీ అక్రమాలు

-రూ.91 లక్షల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం

-నకిలీ ట్రక్ చిట్టీలతో మోసం.. ఆరుగురు నిందితుల అరెస్ట్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భారీ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. నకిలీ ట్రక్ చిట్టీలు సృష్టించి, గోదాంలకు చేరాల్సిన ధాన్యాన్ని అక్రమంగా విక్రయిస్తూ సుమారు రూ.91 లక్షల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన అంతర్‌జిల్లా ముఠాను సిరిసిల్ల పట్టణ పోలీసులు ఛేదించారు.ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గిత్ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.పోలీసులు నిందితుల నుంచి రూ.14.16 లక్షల నగదును స్వాధీనం చేసుకోగా, బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.46.21 లక్షల నిధులను ఫ్రీజ్ చేశారు. కేసులో మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. విచారణలో భాగంగా పెద్దూర్ అపారెల్ పార్క్ గోదాం మేనేజర్ ఉత్కం విజయ్, వాసాల గణేష్ తదితరులు ప్రధాన పాత్ర పోషించినట్లు పోలీసులు గుర్తించారు. ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల నుంచి ధాన్యం వచ్చినట్లు నకిలీ ట్రక్ చిట్టీలు తయారు చేసి, వాటిని సివిల్ సప్లై వెబ్‌సైట్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు.అలాగే వివిధ కేంద్రాల నుంచి వచ్చిన 10 లారీల ధాన్యాన్ని గోదాంలో దించకుండానే రికార్డుల్లో దించినట్లు చూపించి, ఆ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించినట్లు పోలీసులు తెలిపారు.ఈ అక్రమాలపై జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు, డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నారు.అరెస్ట్ చేసిన వారిలో ఉత్కం విజయ్, కమ్మరి రాజశేఖర్, చేపురి మధుకర్, వాసాల గణేష్, గాజుల నవీన్ తదితరులు ఉన్నారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు వ్యవస్థలో జరిగిన ఈ అక్రమాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

-ఆల్ ఇండియా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ డిమాండ్

కామారెడ్డి , జూన్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశానికి కామారెడ్డి జిల్లా అడక్ కమిటీ ప్రతినిధులు గర్దాస్ చంద్ర శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ నిజామాబాద్ జిల్లా కన్వీనర్ డీ.ఎల్.ఎన్.చారి మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతతోనే వారి సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.జర్నలిస్ట్ ల సమస్య ల పై యూనియన్ ఎల్లవేళలా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, నరసింహులు, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా అవగాహన కార్యక్రమాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక





జూన్ 21న నిర్వహించే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో యోగా అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.స్థానిక అభి ఆంజనేయ స్వామి కమిటీ హాల్‌లో హ్యాంగర్ మేనేజ్‌మెంట్ (కోపం, ఒత్తిడి నియంత్రణ) యోగా ద్వారా ఎలా సాధ్యమవుతుందో యోగా శిక్షకులు వివరించారు. అనంతరం యోగా ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు.అలాగే నారాయణ పాఠశాలలో విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ యోగా పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమాలను రాజన్న సిరిసిల్ల యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శశి ప్రభ, డాక్టర్ నస్రీన్, డీపీఎం తిరుపతి, ఆశా వర్కర్లు, ప్రముఖులు, కమిటీ హాల్ యోగా సాధకులు, నిర్వాహకులు, నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణ సాధ్యమవుతుందని వక్తలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల అమలులో కామారెడ్డి జిల్లా విశిష్ట ప్రగతి

-గ్రౌండింగ్‌లో రాష్ట్రంలో 2వ స్థానం
-మంజూరులో 4వ స్థానం
-పూర్తయిన ఇళ్ల నిర్మాణాలు, లబ్ధిదారుల చెల్లింపుల్లో 8వ స్థానం

కామారెడ్డి, జూన్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నాయకత్వంలో, నిరంతర పర్యవేక్షణ తో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో కామారెడ్డి జిల్లా రాష్ట్ర స్థాయిలో విశిష్ట ప్రగతిని నమోదు చేసుకుంది. పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జిల్లా పలు విభాగాల్లో అగ్రస్థానాల్లో నిలిచింది. జిల్లాలో మొత్తం 12,090 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, మంజూరులో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో 4వ స్థానం సాధించింది. అలాగే 10,945 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి చేసి 90.52 శాతం ప్రగతితో రాష్ట్రంలో 2వ స్థానం పొందింది. గ్రౌండింగ్ పూర్తయిన ఇళ్లలో 6,077 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా, పూర్తయిన ఇళ్ల నిర్మాణాల విభాగంలో జిల్లా రాష్ట్రంలో 8వ స్థానం దక్కించుకుంది.



నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం క్షేత్రస్థా యిలో పర్యవేక్షణ కొనసాగిస్తోంది. ఇప్పటికే లబ్ధిదారులకు రూ.238.77 కోట్లు విడుదల చేయగా, లబ్ధిదారులకు చెల్లింపుల పురోగతిలో కూడా కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో 8వ స్థానం సాధించింది. అదేవిధంగా, గృహ నిర్మాణాలకు ఆర్థిక సహకారం అందించేందుకు 2,365 మంది లబ్ధిదారులకు రూ.31.97 కోట్లు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలుగా అందజేశారు. బ్యాంకుల సహకారంతో మరింత మంది లబ్ధిదారులకు రుణ సదుపాయం కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల ఫేజ్--2 అమలుకు సంబంధించి కూడా జిల్లా యంత్రాంగం ముందస్తు సన్నాహాలు చేపట్టింది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించాలనే ప్రభుత్వ లక్ష్య సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

-రైతులు పండించే పంటను చివరి గింజ వరకు కొనకపోతే రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమానికి శ్రీకారం

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 20:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ రెడ్డికాలనిలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నేతలు నేతలు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నుముకగా నిలిచిన తెలంగాణ రైతులకు దారుణంగా వెన్నుపోటు పొడిచింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం , వ్యవసాయాన్ని ఇప్పటికే సంక్షోబంలోకి నెట్టి రైతు బతుకును చిద్రం చేశారు సిఎం రేవంత్ పదేళ్ళపాటు ధీమాగా ధైర్యంగా బతికిన రైతును మళ్లి సమైఖ్య రాష్ట్రం నాటి కష్టాలలోకి నెట్టారు.. పక్కనే గోదావరి కృష్ణ పారుతున్న సాగునీటి వసతు లేదు కరెంటుకు దిక్కులేదు కాలిపోయే మోటర్లు పేలిపోయే ట్రాన్సార్మర్లతో తల్లడిల్లిన రోజు లేదు 60ఏళ్లు తెలంగాణలో వ్యవసాయం కన్నీటి సేద్యంగానే సాగింది కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమానికి పునాది కూడా రైతుల కష్టాలు కన్నీళ్లే మిషన్ కాకతీయ ద్వారా 45వేల చెరువుల పూడిక తీసి భూగర్బ జలాలను పెంచారు కాళేశ్వరం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి కల్పించారు రైతుల ఖాతాల్లో నేరుగా 11విడతల్లో 72,000 కోట్లు జమ చేసి దేశంలోనే చరిత్ర సృష్టించారు. రైతు కుటుంబానికి ఏమైనా జరిగితే రోడ్డున పడకూడదని ఐదు లక్షల రైతు బీమాను అమలు చేశారు రైతుబంధుకు 72,000 కోట్లే కాకుండా రైతు రుణమాఫీకి 29 వేల కోట్లు రైతు బీమాకు 6800 కోట్లు చెల్లించారు. చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కామెంట్స్.. స్వతంత్ర భారతావనిలో తొలిసారి రైతులకు 24గంటల ఉచిత కరెంటును అందించి చరిత్ర సృష్టించారు అది 2014కు ముందు వానాకాలం యాసంగి రెండు పంటలు విస్తీర్ణం కోటి 31 లక్షల ఎకరాలు అది 2023 నాటికి రెండు కోట్ల 30 లక్షల ఎకరాలకు చేరింది కరోనా కష్టకాలంలో 7వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు కల్లాల వద్దే ప్రతి పంటను చివరి గింజ వరకు కొని రైతుకి కొండంతా అండగా నిలిచారు. కేసీఆర్ మద్దతు ధరకు కేవలం వరి ధాన్యమే కాకుండా మొక్కజొన్న జొన్న శనగ కందులు పెసలు సన్నవర్ సోయాబీన కూడా కొనుగోలు చేసింది నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలా పదేళ్లపాటు పండుగల మారిన వ్యవసాయాన్ని మళ్లీ దండుగలా మార్చే కుట్ర చేస్తున్నాడు. ఈ ముఖ్య మంత్రి రైతు బంధులు 15వేలకు పెంచుతానని చివరికి మూడుసార్లు ఎగ్గొట్టి మోసం చేశాడు 24గంటలు ఉచిత విద్యుత్కు ఉరివేయడానికి రైతు డిస్కౌంట్ తెరపైకి తెచ్చాడు. చివరికి రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ఆత్మహత్య చేసుకునే దుస్థితి తెచ్చాడు..రంగారెడ్డి కామెంట్స్. అసెంబ్లీ ఎన్నికల టైం లో అన్ని పంటలు చివరి గింజ వరకు కొనడమే కాకుండా 500 రూపాయలు బోనస్ కూడా చెల్లిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారు 2021నాడు రైతు దీక్షలో పిసిసి అధ్యక్షుడిగా పదివేల కోట్లు ఇస్తే అన్ని పంటలు కొని చూపిస్తా అని చెప్పాడు రేవంత్ ముఖ్యమంత్రిగా రైతుల కోసం ఖర్చు చేసేందుకు ఇప్పుడు రేవంత్ వద్ద పదివేల కోట్లు లేవా అని సూటిగా ప్రశ్నిస్తున్నాం. మోషన్ అలీ కామెంట్స్. కేవలం కేంద్రం పెట్టిన టార్గెట్ ప్రకారం మాత్రమే పంటలు కొనుగోలు చేస్తే ఇక రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎందుకు ఇది రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులను నమ్మించి గొంతు కోయడమే. పంటలు కొనుగోలు చేయకపోతే కేంద్రం మెడలు వంచుతానని మే 25న ముఖ్యమంత్రి చేసిన హెచ్చరిక ఏమైంది అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చివరి గింజ వరకు బోనస్ చెల్లించి కొంటామని చెప్పిన హామీ ఏమైంది? కరుణాకర్ రెడ్డి కామెంట్స్. 40రకాలు ఉన్న బోనస్ను కేవలం ఏడు రకాల కే అని కుదించి రైతులను దొంగ దెబ్బ తీశారు అది కూడా తక్కువ దిగుబడి వచ్చే రకాలకే పరిమితం చేసి రైతులను దగా చేశారు. ఇప్పుడు కేంద్రం కోటాకు మించి ఏ పంట కొనమని చెప్పడమంటే రైతుని దివాలా తీయడమే గతంలో కేంద్రం కొర్రీలు పెడితే ఢిల్లీలో ధర్నా చేసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చరిత్ర కేసీఆర్ ది అని అన్నారు. దుర్గంపూడి నారాయణ రెడ్డి కామెంట్స్ కేంద్రం కొనుగోలు చేయని పంటలు సైతం రాష్ట్ర ప్రభుత్వం తరపున కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచారు కేంద్రం టార్గెట్ పెట్టినంత మాత్రమే సేకరిస్తామనడం అత్యంత దుర్మార్గమైన చర్య రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్క గింజ కూడా కొనకుండా రైతులను దళారుల పాలు చేస్తారా రైతుల నెత్తిన పిడుగు వేసి చేతులు దులుపుకుంటామంటే కుదరదు 71సార్లు ఢిల్లీ యాత్రలు చేసిన ముఖ్యమంత్రి పంట కొనుగోళ్ళని ఒక్కసారైనా ప్రస్తావించారా. నల్లమోతు సిద్దార్థ కామెంట్స్ బడే బాయ్ తో సఖ్యతగా ఉంటే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్న ముఖ్యమంత్రి కేంద్రం నుంచి సాధించింది ఏమిటి?తెలంగాణలో పండే పంటల్లో కేంద్రం కొనేది అరకొర మాత్రమే అందులో వడ్లు మూడో వంతు మిగతా పంటలు కేవలం 25 శాతమే రాష్ట్ర సర్కారు ఇంత దారుణంగా చేతులెత్తేస్తే ఇక 70 లక్షల మంది రైతులకు దిక్కెవరో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఇప్పటికే తెలంగాణలో ఏ రహదారి చూసిన రైతుల ఆందోళనలు నిరసనలతో హోరెత్తుతుంది గత సీజన్లోనే పంటలు కొనకుండా రైతులను కోసపెట్టిన ప్రభుత్వం వచ్చే సీజన్ కు ముందే చేతులెత్తేయడం సిగ్గుచేటు కాడే పడేసిన కాంగ్రెస్ ప్రభుత్వ సర్కారుకు రైతులు కారు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. పాలుట్ల బాబయ్య కామెంట్స్ బిఆర్ఎస్ పార్టీ పక్షాన కూడా ఈరైతు వ్యతిరేక ముఖ్యమంత్రిని రైతు ద్రోహి కాంగ్రెస్ సర్కారును వదిలిపెట్టే ప్రసక్తే లేదు తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకు కొనకపోతే రైతులతో కలిసి బీఆర్ఎస్ మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతుంది పదేళ్లపాటు వ్యవసాయానికి విప్లవానికి కేరాఫ్ గా నిలిచిన తెలంగాణను వ్యవసాయ సంక్షోభానికి చిరునామాగా మార్చే కుట్రలపై 70 లక్షల మంది రైతులు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్య ంలో జంగ్ సైరన్ మోగిస్తాం. కార్యక్రమములో బైరం సంపత్, మట్టపల్లి సైదులు యాదవ్, కుందూరు వీర కోటిరెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, చిర్రా మల్ల య్య యాదవ్, మిర్యాల మధుసూదన్ రావు, జరిపో తుల రాములు గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్, తీరం శెట్టి కోటేశ్వరరావు, పెండ్యాల పద్మ, కోదాటి రమ, ధనావతు దస్రు నాయక్, పున్నా నాయక్, కంపసాటి మధుసూదన్, పేరాల కృపాకర్ రావు, అమరావతి సైదులు, పోలు నాగార్జున తదితరులు ఉన్నారు.



# 40వ ఒలింపిక్ డే రన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,జూన్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 40వ ఒలింపిక్ డే రన్‌ను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి ఒలింపిక్ డే రన్‌ను ప్రారంభించారు. జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల, కామారెడ్డి వద్ద ప్రారంభమైన రన్ కాకతీయ నగర్‌లోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల వరకు కొనసాగింది. ఈ రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులు, యువత, క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.



యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఒలింపిక్ స్ఫూర్తి, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్ గిరి, సంబంధిత జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ డా. కె.పి. అనిల్ కుమార్, చైర్మన్ డా. ఎం. జైపాల్ రెడ్డి, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌లో 3,909 కేసుల పరిష్కారం

-రూ.2.27 కోట్లకు పైగా నష్టపరిహారం, జరిమానాల చెల్లింపు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో మొత్తం 3,909 కేసులను పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి. నీరజ తెలిపారు. ఈ సందర్భంగా నష్టపరిహారం, జరిమానాల రూపంలో మొత్తం రూ.2,27,71,225/- చెల్లింపులు జరిగినట్లు వెల్లడించారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి.

- మోటార్ వాహన ప్రమాద కేసులు -- 15
- సివిల్ తగాదాలు -- 10
- క్రిమినల్ కేసులు -- 246
- సైబర్ క్రైమ్ కేసులు -- 61
- ఎక్సైజ్ కేసులు -- 09
- చెక్ బౌన్స్ కేసులు -- 04
- కుటుంబ తగాదాలు -- 08
- బ్యాంకు కేసులు -- 86
- బీఎస్ఎన్ఎల్ కేసులు -- 23
- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు -- 1,028
- ట్రాఫిక్ చలాన్ కేసులు -- 2,419

ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి శ్రీమతి బి. పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, అదనపు ఎస్పీ డి. చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల కమ్ ఎఫ్ఏసీ కార్యదర్శి డీఎల్ఎస్ఏ పి. లక్ష్మణాచారి, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవునూరి రమాకాంతరావు, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు, పోలీసులు, బ్యాంకు అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి అవకాశం కల్పించడంతో పాటు ప్రజలకు సమయం, వ్యయ ఆదా అవుతుందని అధికారులు తెలిపారు.



# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కార్యదర్శిగా బాశెట్టి నాగేశ్వర్



కామారెడ్డి, జూన్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీ కైలాస శ్రీనివాస రావు , ఉత్తర తెలంగాణ రీజియన్ చైర్మన్ శని శెట్టి గౌరీ శంకర్ చేతుల మీదుగా బీబీ పేట గ్రామానికి చెందిన భాశెట్టి నాగేశ్వర్ కి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ కార్యదర్శిగా నియామక పత్రాన్ని ఇవ్వడం జరిగింది, ఇట్టి సమావేశంలో కైలాస శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికి వారికి వారి పిల్లలకు చదువులో గాని వ్యాపారంలో గాని ఆర్థిక స్తోమత కల్పించాలని సమావేశం ఉద్దేశించి మాట్లాడారు పేద ఆర్యవైశ్యులకు విద్యలో మరియు ఉపాధిలో ప్రభుత్వపరంగా కోట ఉండాలని శ్రీ శని శెట్టి గౌరీ శంకర్ కోరినారు ఇట్టి కార్యక్రమంలో బీబీపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బ యాదగిరి, ఇల్లందులో ఆంజనేయులు, బీబీపేట మండల ఆర్యవైశ్య కార్యదర్శి దుద్దల విశ్వప్రసాద్, బీబీపేట సర్పంచ్ ఉప్పల సాయినాథ్, వాసవి క్లబ్ అధ్యక్షులు మురికి శ్రీనివాస్ ,రెడ్డి శ్రీనివాస్, జోర్రిగల శ్రీనివాస్, తాటిపల్లి రమేష్, అరవపల్లి రమేష్, రామచంద్రం, నీలా భైరయ్య, భాషెట్టి వెంకటేశం, నాఘవేందర్, ఉప్పల మనోజ్, తొడుకునూరి నాగభూషణం, ఆరోపల్లి రాజేందర్, మొగిలిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ ఎంపీడీవో గా ఏ, శ్రీమతిమధురిమ



కామారెడ్డి ,జూన్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా శనివారం శ్రీమతి ఏ మధురిమ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయా గ్రామాల కార్యదర్శులు నూతన ఎంపీడీవోను కు శుభాకాంక్షలు తెలిపారు.

పానీపూరి విక్రయ కేంద్రాల్లో అధికారుల తనిఖీలు

## అపరిశుభ్రంగా ఉన్న ఆహార పదార్థాల తొలగింపు.. పానీ నమూనాల సేకరణ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక

ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో పానీపూరి విక్రయ కేంద్రాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య శాఖ అధికారులు, ఆహార భద్రతా శాఖ అధికారులు సంయుక్తంగా చేపట్టిన ఈ తనిఖీల్లో పలు దుకాణాల్లో అపరిశుభ్రమైన పరిస్థితుల్లో తయారు చేసిన పూరీలు, పప్పు, నీటిని గుర్తించారు. వాటిని వెంటనే సిబ్బందితో తొలగింపజేశారు. ఆహార పదార్థాల తయారీ సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలపై విక్రయదారులకు అధికారులు అవగాహన కల్పించారు. పని చేసే సమయంలో తప్పనిసరిగా ఆప్రాన్లు, హెయిర్ క్యాప్స్ ధరించాలని ఆదేశించారు. అలాగే పానీ నమూనాలను సేకరించి పరిశీలనకు పంపించారు. ఈ తనిఖీల్లో వేములవాడ ఆర్డీవో కే.ఎస్.బీ. కుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖాదర్ పాషా, లోకేష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార విక్రయ కేంద్రాల్లో తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

## పోతిరెడ్డిపల్లిలో శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా పోతిరెడ్డిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మామిండ్ల తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ గన్నమనేని సుధాకర్ రావు, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. నిర్వాహకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.



## ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే, భూసేకరణ పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ అంకిత్





తెలంగాణ పత్రిక దమ్మపేట, జూన్ 20

జిల్లాలో కొనసాగుతున్న ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే, నాన్-క్యాడస్ట్రల్ సర్వే, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం దమ్మపేట మండలంలోని అక్కినేపల్లి, లింగంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా అక్కినేపల్లి గ్రామంలో జరుగుతున్న నాన్-క్యాడస్ట్రల్ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్, భూముల హద్దుల గుర్తింపు, రికార్డుల నమోదు, సర్వే విధానాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సర్వే పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం లింగంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1458లో కొనసాగుతున్న ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. అటవీ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సర్వేలో భూముల సరిహద్దుల నిర్ధారణలో ఖచ్చితత్వం పాటించాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం పెంచి సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు వివరాలు అందిస్తూ అక్కినేపల్లి గ్రామ పరిధిలో సుమారు 4,400 ఎకరాల విస్తీర్ణంలో ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే కొనసాగుతోందని, ప్రస్తుతం పనులు ప్రణాళికాబద్ధంగా సాగుతున్నాయని తెలిపారు. మరో రెండు నెలల్లో సర్వే ప్రక్రియను పూర్తిచేయనున్నట్లు వెల్లడించారు. తదుపరి దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమైన కలెక్టర్, సీతారామ ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, సర్వే, సరిహద్దుల నిర్ధారణ అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే ద్వారా అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ధారణ కావడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనలో భాగంగా సర్వే, భూసేకరణ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి మధు, దమ్మపేట తహసీల్దార్ రామ్ నరేష్, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రావు, సర్వేయర్ నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీఎస్పీ ఇంఛార్జిగా పంగ బాబు



నంగునూరు, జూన్ 20(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన పంగ బాబు బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జిగా నియమితులయ్యారు. బీఎస్పీ చీఫ్ సెక్టార్ సమన్వయకర్తలు(కో-ఆర్డినేటర్లు) అతర్ సింగ్ రావు, సురేష్ ఆర్య, రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి తదితరులతో బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఇటీవల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో బీఎస్పీని బలోపేతం చేసేందుకు రాష్ట్ర నేతలకు పలు సూచనలు చేశారు. బీఎస్పీ చీఫ్ సెక్టార్ సమన్వయకర్తలు అతర్ సింగ్ రావు, సురేష్ ఆర్య ఆదేశాల మేరకు పంగ బాబును మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జిగా నియమించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి తదితరులు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. జోన్(నల్గొండ)-3 బీఎస్పీ చీఫ్ జోన్ ఇంఛార్జి పర్యవేక్షణలో పంగ బాబు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జిగా పనిచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జిగా నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి శనివారం పంగ బాబు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సిద్ధిపేట శాసనసభ నియోజకవర్గ అధ్యక్షుడు కొండ పలకల సంపత్, కోశాధికారి శ్రీరాముల యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీఎస్పీ ఇంఛార్జిగా నియమితులైన పంగ బాబు మాట్లాడుతూ బహుజన ఉద్యమాన్ని వ్యాప్తి చేయడం ద్వారా బీఎస్పీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ తనను నియమించిన బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి, బీఎస్పీ చీఫ్ సెక్టార్ సమన్వయకర్తలు(కో-ఆర్డినేటర్లు) అతర్ సింగ్ రావు, సురేష్ ఆర్య, రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్కారు బడిపై నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం

-కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన పాధ్యాయుడు మండల గణేశ్



నంగునూరు, జూన్ 20(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో విశ్వాసాన్ని పెంపొందించేలా సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మండల గణేశ్ ఆదర్శప్రాయమైన నిర్ణయం తీసుకున్నారు. తన రెండవ కుమారుడు విహాన్ ప్రభోద్‌ను స్వగ్రామమైన బద్దిపడగలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తనకున్న నమ్మకాన్ని చాటి చెప్పారు. మండల గణేశ్ ప్రస్తుతం నంగునూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తన కుటుంబంతో కలిసి బద్దిపడగ గ్రామంలో నివసిస్తున్నారు. తన రెండవ కుమారుడికి బడి ఈడు రావడంతో శనివారం స్వగ్రామమైన బద్దిపడగలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ఈ మేరకు తన సతీమణి కళ్యాణితో కలిసి తన కుమారుడు విహాన్ ప్రభోద్ ను తీసుకుని శనివారం ఉదయం పాఠశాలకు వెళ్ళారు. పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులగూర్ల రాజేశ్వర్ రెడ్డికి ప్రవేశ దరఖాస్తును అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొజ్జ చంద్రకాంత్, శ్రీనివాస్, మంగ పాల్గొన్నారు. గణేశ్ పెద్ద కుమారుడు ఆశిష్ ప్రీతం ఇదే పాఠశాలలో అయిదవ తరగతి వరకు చదివారు. గణేశ్ సతీమణి కళ్యాణి పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్ఎంసీ)చైర్మన్ గా పని చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన మండల గణేశ్ ప్రైవేట్ పాఠశాలను కాకుండా ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేయడం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంటోంది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఆధునిక బోధన విధానాలు, మెరుగైన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని గణేశ్ తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా తండ్రిగా ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందనే సందేశాన్ని ఈ నిర్ణయం ద్వారా సమాజానికి అందించినట్లు చెప్పారు. ప్రస్తుతం అనేక మంది తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యా సంస్థల వైపు మొగ్గు చూపుతున్న తరుణంలో, ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన సొంత కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం విశేషంగా నిలిచింది. ఈ చర్య ఇతర తల్లిదండ్రులకు కూడా స్ఫూర్తిదాయకంగా ఉంటుందని గ్రామస్థులు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. "ప్రభుత్వ బడి అంటే నాణ్యమైన విద్యకు చిరునామా" అనే నమ్మకాన్ని తన ఆచరణ ద్వారా నిరూపించిన మండల గణేశ్ నిర్ణయం ఆదర్శంగా నిలుస్తోంది.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అబ్దుల్లాపూర్ సర్పంచ్ విజయ శ్రీశైలం గౌడ్

అబ్దుల్లాపూర్ జూన్ 20 (తెలంగాణ పత్రిక):-

ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని అబ్దుల్లాపూర్ మెట్ మండలం,అబ్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్,ఉప సర్పంచ్ అంతటి సుష్మా అశోక్ గౌడ్ తొర్రూర్ లోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మాచగోని మహేందర్,గడ్డమీది దశరథ,బండి సునీత ఉపేందర్,బొడుసు రాఘవేందర్,దర్శనం యాదయ్య,లింగాల అఖిల్,నాయకులు మందుగుల సాంబశివ,బుర్ర కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాభావాన్ని తట్టుకుని పంటలను సాగు చేయాలి

-నంగునూరు మండల వ్యవసాయ అధికారి వి.గీత

నంగునూరు, జూన్ 20(తెలంగాణ పత్రిక):



వర్షాలు ఆలస్యమైనా, తక్కువగా కురిసినా తట్టుకునే స్వల్పకాలిక పంట రకాలను ఎంపిక చేసుకుని వాటినే సాగు చేయాలని నంగునూరు మండల వ్యవసాయ అధికారి వి.గీత రైతులకు సూచించారు. దీంతో వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవచ్చు అన్నారు. దీని వల్ల ఆదాయ భద్రత కలుగుతుందని పేర్కొన్నారు. భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడే విత్తనాలు విత్తుకోవాలని తెలియజేశారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేటలో శనివారం ఎల్ నినో ప్రభావం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. వర్షాలు ఆలస్యంగా కురిసే అవకాశం ఉందని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయాలని చెప్పారు. వరి సాగుపైనే ఆధారపడకుండా పంటల మార్పిడి విధానాన్ని పాటించాలని తెలిపారు. తక్కువ సాగు నీటి అవసరం ఉండే కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, సజ్జలు, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం మంచిదని చెప్పారు. వ్యవసాయ శాఖ రూపొందించిన ఎల్ నినో అవగాహన కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల సన్న వడ్లకు మాత్రమే బోనస్ అందుతుందని తెలిపారు. రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని తెలియజేశారు. రైతు గుర్తింపు కార్డు కోసం ఫార్మర్ రిజిస్ట్రీ వెంటనే చేయించుకోవాలని చెప్పారు. దీనికోసం సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారికి గానీ, సీఎస్సీ కేంద్రంలో గానీ, దగ్గరలోని మీసేవలో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సంగు పురేందర్,ఉప సర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నాన్నల దినోత్సవం లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి, జూన్ 20,(తెలంగాణ జిల్లా ప్రతినిధి)

నేడు ప్రపంచ తండ్రుల ది నోత్సవం తల్లి జన్మనిస్తే తండ్రి గొడుగు అయ్యి నీ డను ఇస్తాడు.కనిపించే దైవం అమ్మ అయితే కని పించనిదేవుడునాన్న. పిల్లలపై తండ్రుల ఆరాటం గ మనిద్దాం.ఒక రోజు ఒక్క పిల్లవాడు తన తండ్రి తో కలిసిజాతరకువెళ్ళాడు. కొడుకును జాతర అంత తిప్పి సంతృప్తి పరచాలని తండ్రి కోరిక,జాతర అంత తిరిగి మంచిమంచిబొమ్మలు కొనుక్కోవలని పిల్ల వాడి ఆలోచన.పుత్రుడి కి జాతర విశేషాలు వివరి స్తూమెల్లగానడుస్తున్నాడు నాన్న.తనకు ఇంకా బొమ్మలు కొనిపెట్టలేదు అని ఉద్విగ్నతకు లోను అవుతున్నాడు.తన దగ్గ ర ఉన్న డబ్బులతో ఏమి కొనియ్యగలనుఅనినాన్న ఆలోచిస్తున్నాడు. పిలవాడికి ఒక బొమ్మ నచ్చి కొని య్యిమన్నాడు.జేబులోని డబ్బుల ను చూసి ఇం కొంచం ముందుకు నడు వుఅన్నాడుతండ్రి.పిల్లవాడి కి నచ్చిన బొమ్మలు కొ నియ్యలేని స్థితిని చూ సి తండ్రి మదనపడుతున్నా డు, మరియుతనలోతానే తిట్టుకుంటున్నాడు.తన దగ్గర ఉన్న డబ్బుతో ఏది కొనగలన అని అలిచిస్తు న్నాడు.జాతర లో ఉన్న అన్ని బొమ్మలు కొనెయ్యా లి అనిఅనుకుంటున్నపిల్ల వాడికి కోపం ఎక్కువైంది. తాను అడిగిన వస్తువుల ను కొనియ్య లేదు ఎందు కు జాతరకు తీసుకొచ్చిన ట్లు అనుకుంటున్నాడు బాబు. ఉన్న డబ్బు అం తాపిల్లాడు బొమ్మలకు ఖర్చు పెడితే ఇంట్లో జరు గుబాటు మాటేమిటి అని నాన్న ఆందోళన ఏదైనా బొమ్మ కొని కొడుకుని సం తోష పెట్టాలని నాన్నమన సులో ఆరాటం ఇంతలో నాన్నను ఎవరో పలక రిం చారు పిల్లలు చేయివదిలి నాన్నమాట్లాడుతున్నాడు జాతరలో జనంపెరిగారు. పిల్లాడినాన్ననుగమనించకుండా ముందుకెళ్ళి పో యాడు. వెనక్కి తిరిగిచూ స్తే నాన్న కనిపించలేదు భయం కలిగింది కన్నీళ్లు వచ్చాయిఏ డుపుమొదలైంది అందరూ పొగరు బొమ్మలు ఇస్తా ఏడవద్దు అన్నారు,బొమ్మలు వద్దు నాన్న కావాలి అన్నాడు. నాన్న కావాలి అన్నాడు ఎవరు ఏం చెప్పినా ఏడు బాగలేదుబొమ్మలుకొనివ్వ లేదని మనసులో నా న్నతిట్టుకున్నపిల్లాడుబొమ్మల గురించి ఆలోచిం చడం లేదు నాన్న కావా లని ఏడుస్తున్నాడు, కొడు కుని వెతుక్కుంటూ అక్క డికి చేరిన చూసి ఆనం దంగా తండ్రి గుండెల్లో చేరిపోయాడు. ఆ పిల్లవా డు బొమ్మలు కొందామా పద పద అన్నాడు నాన్న నువ్వు ఎప్పుడు నా చే యి విడవద్దు ఇంటికి వె ళ్దాం పద అన్నాడు కొడు కు. నాన్న ఉంటే భరోసా నాన్న ఉంటే ధైర్యం కొవ్వ త్తిలా కరుగుతూ వెలుగు నిచ్చే వాడు నాన్న రాళ్ల దెబ్బలు తిని పళ్ళు ఇచ్చే చెట్టు లాంటివాడు నాన్న వేలు పట్టినడిపించేవాడు వేలు ఖర్చుపెట్టి చదివిం చేవాడు మన విజయం కొరకు తప్పించేవాడు కష్టాలగరాలన్ని కంఠంలో దాచుకున్న శివుడు నాన్న చేసినత్యాగాలగొప్పతనం నాన్న బాధ్యతఎన్నిచెప్పు కున్నా తక్కువే మళ్ళీ బా ల్యం వెనక్కి తీసుకునేలా అవకాశం వస్తే నీ మనసు నొప్పించకుండా నీ చేయి పట్టుకున్నాడు ఒక్క మా ట వృద్ధాప్యంలో నిరాధా రణకు గురి చేయవద్దు తండ్రుల ఆశలను నీరు కార్చవద్దు.తండ్రి గురించి చెప్పుకునే స్థితి కన్నా నీ గురించి తండ్రి చెప్పుకునే స్థాయికి రావాలి.

## వాసవి క్లబ్ ఎం.ఆర్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా 'డాన్ టు డస్క్' సేవా కార్యక్రమాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్‌లో భాగంగా వాసవి క్లబ్ ఎం.ఆర్ కరీంనగర్ (3102) ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9:30 గంటల నుంచి "డాన్ టు డస్క్" (ఖుఋఅ్ శీ ఐబంఏ -- సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు) సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ కోతి రాంపూర్‌లోని గిద్దె పెరుమాళ్ల స్వామి దేవాలయంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశీలకులుగా విచ్చేసిన విశిష్ట అతిథులు వీఎస్ఎం ఉపేందర్ , వీఎస్ జైన అర్చన రాజ్ పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేయించారు.అనంతరం వాసవి క్లబ్ ఎం.ఆర్ కరీంనగర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.






**నిర్వహించిన సేవా కార్యక్రమాలు**

కరీంనగర్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అత్యవసర ఫోన్ నంబర్లు, ఆపత్కాలంలో అవసరమయ్యే రక్తదాతల ఫోన్ నంబర్లతో ఫ్లెక్సీల ఏర్పాటు. గోశాలలో గోవులకు గ్రాసం అందజేత.గిద్దె పెరుమాళ్ల స్వామి దేవాలయానికి సిమెంట్ బెంచీల అందజేత. మానేరు బ్రిడ్జి వద్ద ఉన్న వాసవి వృద్ధాశ్రమానికి మెడికల్ కిట్ అందజేత.కోతి రాంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులను శాలువాలతో సత్కరించి నోట్‌బుక్స్, పెన్నులు అందజేత.వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌కు 3 కేసీజీఎఫ్‌లు, 3 మిడ్‌కాన్ రుసుముల అందజేత. ఐదుగురు నూతన సభ్యత్వాల నమోదు.ఎంపిక చేసిన ఐదుగురు విశిష్ట వాలంటీర్ల వివరాల అందజేత.ఈ సందర్భంగా పరిశీలకులుగా వచ్చిన వీఎస్ఎం శ్రీ ఉపేందర్, వీఎస్ శ్రీ జైన అర్చన రాజ్ ఇప్పటివరకు క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాల వివరాలు, రికార్డులు, ఫొటో ఆల్బమ్‌లను పరిశీలించి క్లబ్ సేవలను అభినందించారు. భవిష్యత్ సేవా కార్యక్రమాలకు పలు సూచనలు, సలహాలు అందించారు.క్లబ్ సేవలను ప్రశంసిస్తూ రికార్డులపై "వెరీ గుడ్", "ఎక్సలెంట్" వంటి ప్రోత్సాహక వ్యాఖ్యలు నమోదు చేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన రీజనల్ చైర్‌పర్సన్ శ్రీ రాచమల్ల గాయత్రి , జోనల్ చైర్‌పర్సన్ కాసనగొట్టు వజ్రలక్ష్మి క్లబ్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఎం.ఆర్ కరీంనగర్ అధ్యక్షులు చిట్టిమల్ల సత్యనారాయణ , కోశాధికారి శ్రీ పైడ రవి, పూర్వాధ్యక్షులు శ్రీ కాముని తిరుమలేష్ గుప్తా, యాంసాని అశోక్ మరియు ఇతర క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ గల్ఫ్ బాధితుల సంక్షేమ సంఘం రాష్ట్ర సలహాదారుగా మహమ్మద్ లాలా నియామకం


సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ లాలాను తెలంగాణ గల్ఫ్ బాధితుల సంక్షేమ సంఘం రాష్ట్ర సలహాదారుగా నియమించారు.ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతక్కారి కాంత నియామక పత్రాన్ని మహమ్మద్ లాలాకు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు భూతక్కారి కాంత గొల్లపల్లి గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ మరియు పాలకవర్గ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గల్ఫ్ బాధితుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.గల్ఫ్‌లో అనివార్య కారణాలతో ఎవరైనా మృతి చెందితే వారి మృతదేహాలను స్వదేశానికి తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే గల్ఫ్ బాధితుల భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.గల్ఫ్ బాధితులకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా సంఘం దృష్టికి తీసుకురావాలని, పార్టీలకు అతీతంగా బాధితుల సంక్షేమం కోసం పనిచేస్తామని భూతక్కారి కాంత పేర్కొన్నారు.దజిల్లాలో గల్ఫ్ బాధితుల సమస్యలను రాష్ట్ర సలహాదారుగా నియమితులైన మహమ్మద్ లాలా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండ రమేష్, పాలకవర్గ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు భూతక్కారి కాంతను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# పేదవాడి సొంత ఇంటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ పార్టీ

-హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ కు రుణపడి ఉంటాం



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( జూన్ 20)

కమలాపూర్ మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కాంగ్రెస్ అందించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన బైరి రాజమణి- బిక్షపతి నూతన గృహప్రవేశం కార్యక్రమం లో హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్"మౌటం కుమార స్వామి పాల్గొని లబ్ధిదారులను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బైరి రాజమణి బిక్షపతి కాంగ్రెస్ ప్రభుత్వం, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు అందించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మా ఇంటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తపరుస్తూ, ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ డాక్టర్" మౌటం కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిరుపేదలకు అండగా ఉంటుందని పేదలకు కష్టాల్లో ఉంటే ప్రణవ్ బాబు ముందుంటాడని ఇండ్లు లేని గుడిసెలు లేని నియోజకవర్గం గా హుజురాబాద్ ను తీర్చిదిద్దే ప్రయత్నంలో ముందు ఉంటాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంకుష్, వార్డ్ మెంబర్స్ మార్కా అశోక్, గంధ సిరి అనిల్, పోడేటి రాజు, మౌటం బన్నీ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆత్మకూరు, జూన్ 20: (తెలంగాణ పత్రిక).

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన ఓ ఆటో డ్రైవర్ ఇటీవల మృతి చెందడంతో, శ్రీ చెన్నకేశవ స్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు కలిసి రూ.38 ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు అర్షం బిక్షపతి, ఉపాధ్యక్షుడు అర్షం లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొడపాక రాజు, కార్యదర్శి బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొని మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో తోటి డ్రైవర్ కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యత అని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలలో అధిక ఫీజులను నియంత్రించాలి



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 20

చిన్నశంకరంపేట మండలంలో ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకుల ఆధ్వర్యంలో శనివారం మండల ఎంఈఓ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.బిఆర్ఎస్వి నాయకులు మాట్లాడుతూ, మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని వాటిని వెంటనే నియంత్రించాలని దీని ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు ఇబ్బంది అవుతుందని ప్రైవేట్ పాఠశాలలో పేద విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కానీ ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు ఇందుకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి పాఠశాలల్లోనే బ్యాగులు పుస్తకాలు విక్రయిస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని అధికారులు ఇది గమనిస్తున్న చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, వాటిని కూడా వెంటనే పరిశీలించి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలను కూడా ముట్టడిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఇమ్మడి నరేష్, అతెల్లినాగరాజు,గోపాల్ నాయక్, పోతరాజు రాజు, బైండ్ల రాజకుమార్, నవీన్, గణేష్,సతీష్, రాజు,వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే యోగ దినోత్సవం, యోగమే ఆరోగ్యం

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి, జూన్ 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)






నేడు16వయోగదినోత్సవం.2014 సెప్టెంబర్ 27 భారత ప్రధానమంత్రినరేం ద్రమోడి యూ.ఎన్. ఓ స మావేశం లో అంతర్జాతీ య యోగా దినోత్సవం ప్రతి సంత్సరం జూన్ 21 న జరుపుకునుటకు ప్రతి పాదన చేశారు .ఈ తీర్మా నానికి 193 దేశాలు ఉండ గా 175 దేశాలు మద్దతు ఇచ్చారు.ప్రపంచ వ్యాప్తం గాయోగదినోత్సవం2015 జూన్ 21నాడుప్రధానిమో డీ న్యూ ఢిల్లీ.లోని రా జ్ ఫథ్ లోనిర్వహించారు.ఆ వెడుకులకు 84దేశాల ప్ర తినిధులుహాజరుఅయ్యా రుప్రతినిధులతోపాటు35 వెల తొమ్మిది వందలఎన బై ఐదు మంది హాజరుఅ య్యారుప్రపంచరికార్డ్ ,గిన్నిస్ బుక్ రికార్డ్ నెల కొ ల్పారు. ప్రతి సంత్సరం భారత్ దేశం లోను, ప్రపం చనగరాల్లోయోగదినో త్సవంనిర్వహిస్తున్నారు..ప్రాచీనభారతీయసంప్రదాయంయొక్కఅమూల్యమై నబహుమతియోగ, శారీరక మానసిక శ్రేయస్సును పెంచడానికి అత్యంతవిశ్వ సనీయ సాధనంగా ఉద్భ వించింది.పతంజలియోగ కు ఆద్యుడు. యోగ అనే పదం సంస్కృతం యుస్ నుంచి ఉద్భవించింది. దీ ని అర్థం చేరడం కాలి పెట్ట డంలేదాఏకంచేయటడం,ఇది మనసును శరీరం ను ఐక్యత చేస్తుంది. ఆలోచ నచర్యయొక్కనిగ్రహం, నెరవేర్పు,మానవుడుప్రకృతిమధ్యసామరస్యం, ఆరోగ్యం మరియు శ్రేయస్సు కు ఒకసాధనం. సంస్కృత కవి భర్తహరి దీని ప్రాధన్య తను ఎత్తి చూపుతూ ఇ లా అన్నారు. యోగ సాధ న తో తండ్రిని రక్షించే గు ణం,తల్లిలోని క్షమ గు ణం, శాశ్వతస్నేహితుడిగా మారె మానసిక ప్రశాంత త కొన్ని మంచి లక్షణాలు అలవర్చుకోగలరు.క్రమం తప్పకుండాయోగచెయ్యడం ద్వారా సత్యం మన బిడ్డగామారుతుంది.మన సోదరుణ్ణికారుణిస్తుంది. మనసోదరుడినియంత్రణలోఉంచుతుంది. భూమి మనకు మంచిది అవు తుంది.జ్ఞానంమనఆకలిని తీర్చుతుంది. యోగకు మతం మందు అంట గట్ట వద్దు. పూర్వికులు అందిం చిన దానిని వదలిమందు లవెంబడి పరిగెత్తుతు న్నాం ఇంకా ఇబ్బంది లకుగురిఅవుతున్నారు. యోగనుఅనుసరిద్దాం, యోగుల్ల జీవిద్దాం.

## ప్రత్యేక విస్తృత పునర్విమర్శ( ఎస్ ఐ ఆర్)

-2026 ఓటరు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, జూన్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక విస్తృత పునర్విమర్శ 2026 కార్యక్రమంపై ఓటర్లలో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించి, ఎన్నికల ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రత్యేక విస్తృత పునర్విమర్శ కార్యక్రమంలో భాగంగా జూన్ 25, 2026 నుంచి జూలై 24, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబ డుతుందని, అభ్యంతరాలు దరఖాస్తుల పరిశీలన అనంతరం అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించ బడుతుందని తెలిపారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించనున్నట్లు పేర్కొంటూ, ప్రజలు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్, గిరి, జైపాల్ రెడ్డి ఎమ్మార్వోహిమబిందు, మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమారాణి ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ,ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కాలనీలే లక్ష్యం...ప్రజారోగ్యంపై అప్రమత్తత అవసరం



-వర్షాకాలం దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు చేపట్టండి
-తాగునీరు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి
-మున్సిపల్ అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే దిశానిర్దేశం
-పనుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పించుకోవద్దని సూచన
-నిర్లక్ష్యధోరణి వీడకుంటే సహించబోనని మల్ రెడ్డి రంగారెడ్డి హెచ్చరిక

ఆదిభట్ల సర్కిల్ జూన్ 20(తెలంగాణ పత్రిక):-

పనుల కోసం ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా...సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు.విధినిర్వహణలో నిర్లక్ష్యధోరణి వీడనాడ కుంటే సహించబోమని ఆయన హెచ్చరించారు.శుక్రవారం సాయంత్రం తొర్రూర్ లోని క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ పరిధిలోని ఆదిబట్ల సర్కిల్ లో గల తుర్కయంజాల్,ఆదిబట్ల మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాత్రయ్యే వరకు సుదీర్ఘంగా సాగిన ఈ సమీక్షలో వివిధ అంశాలపై ఎమ్మెల్యే అధికారులకు దిశానిర్దేశం చేశారు.పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని...చెత్త సేకరణ,డ్రైనేజీ నిర్వహణ,డంపింగ్ లాంటివి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్వహించాలని చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా మరింత అప్రమత్తత అవసరమన్న ఎమ్మెల్యే.... దోమల నివారణకు ఫాగింగ్,బ్లీచింగ్ పౌడర్ లాంటివి చల్లుతుండాలని సూచించారు. ప్రజారోగ్యం అత్యంత ప్రాధాన్యతాంశమైనందున... .సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.రోడ్ల నిర్మాణాల పురోగతిపై ఆరా తీసిన మల్ రెడ్డి....కొత్త రోడ్ల నిర్మాణం,మరమ్మతుల్లో వేగం పెంచాలన్నారు. తాగునీటి సరఫరా,లీకేజీలలాంటి



అంశాలపై అధికారులతో చర్చించారు.కూడకు ,,కాలనీల్లో పనిచేయని స్ట్రీట్ లైట్లను వెంటనే పునరుద్ధరించాలని చెప్పారు.ప్రభుత్వ స్థలాల గుర్తింపు,రక్షణ, పార్కుల అభివృద్ధిపై సూచనలు చేశారు.జోన్ల పరిధిలో అందుతున్న సంక్షేమ పథకాలం గురించి ఆరా తీసిన ఎమ్మెల్యే.... అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని చెప్పారు.నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత తనదని చెప్పిన ఆయన..ప్రజలకు మెరుగైన సేవలందించటమే అధికారుల విధిగా గుర్తు చేశారు.ఈ సమీక్షలో జోనల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణరెడ్డి,వార్డు ఆఫీసర్లు,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా



మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 20:(తెలంగాణ పత్రిక):-

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు స్థానిక రైతు వేదిక వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యూరియా యాప్ రద్దుచేసి ,పెండింగ్ లో ఉన్న రుణమాఫీ రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కాంప్లెక్స్ ఎరువులపై దశల వారిగా రాయితీలు కట్ చేసి రైతులపై పెను భారం మోపుతుందన్నారు తెలిపారు. యూరియా యాప్ ద్వారా బుక్ కాక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా నిత్యావసర సరుకులు, డీజిల్ పెట్రోల్, గ్యాస్, అడుగుపిండి దరలను పెంచిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు రైతుల దగ్గర నుండి భూమి లాక్కొని ఇచ్చే ప్రయత్నాలు కొనసాగిస్తున్నదని విమర్శించారు. యూరియా యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు గోవిందరెడ్డి, నాయకులు శశిధర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాజీ సర్పంచులు సైదమ్మ నాకు సేల్ రైతులు సాయన్న రవి నాయక్, శ్రీను, షరాబు రెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కవితక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

-ఎల్లారెడ్డిపేటలో టీఆర్ఎస్ ఫ్లెక్సీ దహనం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: టీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మజీద్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 20, తెలంగాణ పత్రిక





ఈ నెల 18న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ అధినేత కవితక్క పర్యటన సందర్భంగా నిర్వహించిన జెండా పండుగ, భారీ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు టీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మజీద్ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ.. కవితక్క సభ విజయవంతం కావడంతో కొందరు బీఆర్ఎస్ నాయకులు అసహనానికి గురై ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కేసీఆర్ నగర్ వద్ద టీఆర్ఎస్ మండల నాయకుడు కదిరే భాస్కర్ గౌడ్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని కాల్చారని ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు, ఫ్లెక్సీ దహనం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కవితక్క జిల్లా కేంద్రంలో అడుగుపెట్టగానే కొన్ని పార్టీల నాయకుల్లో ఆందోళన మొదలైందని మజీద్ అన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి కవితక్కకు ఘన స్వాగతం పలికారని తెలిపారు.మహిళా నాయకత్వానికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని, కవితక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలని పలువురు ఆకాంక్ష వ్యక్తం చేశారని పేర్కొన్నారు. మహిళలు, ప్రజల సమస్యల పరిష్కారానికి మహిళా నాయకత్వం మరింత ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సభకు వచ్చిన ప్రజా స్పందనను చూసి ఓర్వలేకనే అర్ధరాత్రి సమయంలో ఫ్లెక్సీని కాల్చడం జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉందని, అయితే ద్వేషపూరిత చర్యలను సహించేది లేదని హెచ్చరించారు.సిరిసిల్ల సభకు అడ్డంకులు సృష్టించినప్పటికీ ప్రజల స్పందనతో కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. ఫ్లెక్సీ దహనం ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మజీద్ కోరారు.

## మాజీ ఎంపిటీసీ అంజాగౌడ్ అంత్య క్రియలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

-మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 20



చిన్నశంకరంపేట మండలం ధర్పల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ బబ్బురి అంజా గౌడ్ అంతక్రీయలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై పార్థివ దేహంపైపార్టీ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ అంతక్రీయలకు మాజీ జెడ్పీటీసీ పోతరాజు రమణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హలవత్ మోహన్ నాయక్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి ఆవుల గోపాల్ రెడ్డి మాజీ ఎంపిటీసీ ఉప్పలపు శివకుమార్, యువ నాయకుడు రాజశేఖర్ రెడ్డి, ఉదయ్ కుమార్, ప్రవీణ్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

- రిమాండ్ కు తరలింపు

ఆత్మకూరు, జూన్ 20: (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు గ్రామానికి చెందిన పాండవుల దివ్య ఫిర్యాదు మేరకు, ఆమె మాజీ భర్త పాండవుల కిరణ్ ఇంటి వద్దకు వెళ్లి అసభ్య పదజాలంతో దూషిస్తూ గొడవకు దిగిన ఘటనలో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశామని సిఐ సంతోష్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం జూన్ 18న దివ్య 100 డయల్‌కు ఫిర్యాదు చేయడంతో ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు ఆర్. ప్రవీణ్ కుమార్, జె. శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో పాండవుల కిరణ్ పోలీసులను దూషించడమే కాకుండా కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్‌ను నెట్టివేయడంతో ఆయన ఎడమ కాలుకు గాయమైంది. దీనిపై కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి పరకాల న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. కోర్టు అతనికి 14 రోజుల రిమాండ్ విధించగా, పరకాల జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఇన్‌స్పెక్టర్ ఆర్. సంతోష్ మాట్లాడుతూ, పోలీసు విధులకు ఆటంకం కలిగించే వారిపై, పోలీసు సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143